ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Phone: Editorial—70003
Office—Three Lines—72126
Reg. H. 389.

Largest Circulated Telugu Daily Published From The Capital

ఉదయం * *

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1967 ఏప్రిల్ 1 నుంచి

క్యాలెండర్	249 చెం.మీ. వరకు చెం.మీ. 1 కి	8–00
కాంట్రాక్టు	250 చెం.మీ. 12 నెలలకు	2–00
కంపెనీ టెండర్లు, కోర్టునోటీసులు,		4–00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	(సర్ ఛార్జీ అదనం)	

వివరాలకు : అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	8–75	4–35	4–90
మూడు నెలలకు	11–00	13–00	14–50
అర్ధ సంవత్సరానికి	21–50	25–50	28–50
సంవత్సరానికి	42–00	50–00	56–00

వివరాలకు : సర్క్యులేషన్ మేనేజర్,
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్, (ఆం.ప్ర.)

సంపుటి 8 : సంచిక 231 * సికిందరాబాద్ 30—5—1968 గురువారం * 6 పేజీలు: 12 పైసలు

భరణాల రద్దు పైపునరాలోచనకు కేంద్రహోమ్ మంత్రి నిరాకరణ

నిర్ణయం అమలుకు పద్ధతిని రూపొందించడమే మిగిలినదని సంస్థానాధీశులకు స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 29 (యు.ఎన్.ఐ)

రాజరిక భరణాలను రద్దుచేయాలనే సంకల్ప విషయంలో పునః పరిశీలన జరపవలసిందన్న మాజీ సంస్థానాధీశులఅభ్యర్థనను కేంద్ర యాంగ మంత్రి శ్రీ వై.బి. చవాన్ నేడు నిరాకరించారు.

మాజీ సంస్థానాధీశుల మండలి ప్రతినిధులతో నేడు ఇక్కడ గంట సేపు కేంద్రయాంగమంత్రి చర్చలు జరిపారు. రాజరిక భరణాలను రద్దుచేయాలనే వైఖరి తిరుగులేదని ఆయన వారికి స్పష్టంచేశారు. "ఇప్పటికే దాని పేరా అమలుజరపడమనేదే చర్చించవలసిన సమస్య." అని ఆయన వివరించారు.

సంస్థానాధీశుల ప్రతినిధులతో తన చర్చల ఫలితాన్ని శ్రీ చవాన్ కేంద్రమంత్రివర్గానికి నివేదిస్తూ, భరణాల రద్దుకు గైకొనవలసిన చర్యలను మాచిస్తారు.

భరణాలను రద్దుచేసే వైఖరానికి తాము సమ్మతి చేకూర పోతున్నామనీ, అది సమంజసమని తమకు నమ్మకముదర లేదని సంస్థానాధీశుల ప్రతినిధులు శ్రీ చవాన్‌కు స్పష్టం చేసినట్టు తెలుస్తున్నది.

తమ వాదాన్ని ప్రభుత్వంఅవగాహన చేసుకోలేదని వారు విచారం వ్యక్తం చేశారు.

వారులేవదీసిన వాదనలకుసమాధానం చెబుతూ, రాజరికభరణాలురద్దు చేయాలని ప్రభుత్వంనిర్ణయంగైకొన్నవిమ్మట ఇకమిగిలివదల్లా, దాని అమలు జరిపే పద్ధతి రూపొందించడమేనని శ్రీచవాన్ వారికి స్పష్టీకరించారు.

"మౌలికసూత్రంవిషయంలోనిర్ణయం జరిగినదనే విషయంలోను ప్రశ్న మాత్రం సంశయంలేదు" అని ఆయనఅన్నారు.

ఈ సమస్యవల్ల మానవతా దృక్పథం రీత్యా ఉత్పన్నమయ్యే సమస్యలను ప్రభుత్వం పూర్తిగా గుర్తించినదనీ, వ్యక్తులకు కష్టాలు కలుగనీయరాదనే ఆశయమేనని శ్రీ చవాన్ వివరించారు.

"అందులేకనే తనిర్ణయాన్ని అమలు జరిపే పద్ధతి గురించి వారితో చర్చించాలని మాము కోరాము" అని శ్రీ చవాన్ అన్నారు.

"కాలాతీతం కారాదనేది ముఖ్యం మాత్రప్రాయంగా నిర్ణయం గైకొన్న విమ్మట దానిని అమలుజరిపేవిషయాన్ని నిరవధికంగా వాయిదా వేయడానికి వీలులేదు" అని కేంద్రయాంగమంత్రిఅన్నారు

గత రెండురోజులుగా మాము సమాలోచనలు జరిపి రూపొందించుకొన్న సుదీర్ఘమైన పత్రాన్ని సంస్థానాధీశుల ప్రతినిధులు నేటి చర్చలలో చదివి వినిపించారు.

"స్వాతంత్ర్య పోరాట కాలంలో సంస్థానాధీశులు చేసినత్యాగాలుతమ్మకై మాము స్వచ్ఛందంగా" ఇండియన్ యూనియన్‌లో చేరడం మొదలుగాగల సమాచారాన్ని ఆ పత్రం వివరించింది.

సంస్థానాధీశుల మండలి ప్రతినిధులు 12మంది కేంద్రయాంగకార్యదర్శి శ్రీ ఎల్. పి. సింగ్ నేటి చర్చలలో పాల్గొన్నారు.

ధరంగధర, బిలాస్‌పూర్ మహారాజులు సంస్థానాధీశుల తరపున వాదించారు.

త్రిపుర, జైపూర్ మహారాజులు సంస్థానాధీశుల తరపున వాదించారు.

బీహార్‌లో తీవ్రమైన పడగాడ్పులు

మృతుల సంఖ్య 50కి పెరుగుదల

పాట్నా, మే 29 (యు. ఎన్. ఐ)

బీహార్‌లో పడగాడ్పులవల్ల మరణించిన వారి సంఖ్య 50కి పెరిగినది. హజారీబాగ్ జిల్లాలో 12 మంది పాలమౌ జిల్లాలో 10 మంది పాట్నా జిల్లాలో 9 మంది, గయ 13 మంది, షాహాబాద్, ధనబాద్ లో ఆరుగురువంతున పలాము, పరగణాలలో నలుగురు చనిపోయారు. ఎండల తీవ్రతవల్ల వెక్కువోట్లు మంచినీటి ఎద్దడి ఏర్పడినది.

బీహార్ ముఖ్యమంత్రి శ్రీ భోలా పాశ్వన్ సిన్హామకూలా పోమవారంనాడు పూర్ణియామండి విమానంద్వారా పర్యటించారు పడగాడ్పులవల్ల తగిలిన నష్టాలపరిశీలించారు. నిన్నటివరకు ఆయన జ్వరంతో బాధపడ్డారు.

హజారీబాగ్‌లో ఎండలు మాడ్చేస్తున్నాయి. సోమవారంనాడు ఉష్ణోగ్రత 115 డిగ్రీలకు పెరుగుతున్నది.

పడగాడ్పులవల్ల విద్యార్థులు కొన్ని పాఠశాలలో మూర్ఛపోయారని తెలియగానే పాఠశాలలు వెంటనే స్కూళ్ళను మూసివేయవలసిందిగా కోరుతున్నారు.

మార్చిలో ఉపాధ్యాయులు సమ్మె చేసిన కారణంగా పాఠశాలపూర్తి కానందున ఈరోజు బీహార్ లో ఇంకా పాఠశాలలకు సెలవులు ఇవ్వలేదు.

ఈప్రాంతంలోని బావులు, చెరువులు ఎండిపోయినవని, బ్రాగదానికి నీరుదొరకడంలేదు.

28 మంది సభ్యులతో మైసూరు కొత్త మంత్రివర్గ ప్రమాణస్వీకారం

జెట్టిగ్రూపువారికెవరికీ స్థానం లభించని స్థితి

బెంగుళూరు, మే 29 (యు. ఎన్. ఐ)

శ్రీ వీరేంద్రపాటిల్ నాయకత్వాన 28 మంది సభ్యులతో ఏర్పడిన మైసూరు నూతన మంత్రివర్గం నేడు ఉదయం ఇక్కడ ప్రమాణస్వీకారం చేసినది.

ఈ మంత్రివర్గంలో 12 మంది కేబినేట్ మంత్రులు. ఐదుగురు సహాయ మంత్రులు, 11 మంది ఉపమంత్రులు ఉన్నారు.

శ్రీ పాటిల్‌కు ప్రత్యర్థి అయిన శ్రీ జెట్టి వర్గానికి చెందినవారెవరికీ ఈ మంత్రివర్గంలో స్థానం లభించలేదు

నేడు ఉదయం 10 గంటలకు రాజభవన్‌లో మూడవ మంత్రివర్గ ప్రమాణస్వీకారోత్సవం జరిగింది. గవర్నర్ శ్రీ జి.ఎస్. పాఠక్ కొత్తమంత్రులచేత పదవీ ప్రమాణస్వీకారం చేయించారు.

తుదిగా శ్రీ ఎస్. నిజలింగప్ప 21 మంది సభ్యులతో కూడిన తనమంత్రివర్గం రాజీనామాను గవర్నర్‌కు అందజేశారు.

ప్రమాణ స్వీకారానికి ముందు శ్రీ నిజలింగప్ప మంత్రివర్గం రాజీనామాను గవర్నర్ ఆమోదించారు.

"భారంలోఅలలోగా మరి ఒకరిద్దరు మంత్రులను చేర్చుకోవాలని సంకల్పించారు. వారిలో ఒకరికి కేబినెట్ హోదా లభిస్తుంది" అని శ్రీ వీరేంద్ర పాటిల్ ప్రమాణస్వీకారానికి ముందు ప్రకటించారు.

మంత్రుల జాబితాను గవర్నర్‌కు పంపిన విమ్మట, క్షణికలకు జారీ చేశారు.

కేబినెట్ హోదా పొందిన కొత్త మంత్రులు: శ్రీ యు. టి. వీరేంద్ర పాటిల్ ముఖ్యమంత్రి. ఎమ్. రామకృష్ణ హెగ్డే, కె. పుట్టస్వామి గౌడ, కె. రాచయ్య, ఎస్. ఎమ్. జాదగౌడ, కె. వి. శంకరగౌడ, కె. లక్కప్ప, మహమదలీ మహబాత్ అలీ, వై. రామకృష్ణ, వి. ఎల్. పాటిల్.

సహాయ మంత్రులు:- శ్రీయుతులు ఎ. జి. దొడ్డమేటి, ఆలూర్ హనుమంతప్ప, జి. వి. శంకరరావు, హెచ్ సి. లింగారెడ్డి, వి. విఠల్ జాసి పెట్టి

ఉపమంత్రులు:- శ్రీ యుతులు హెచ్.సి. శోరయ్య, ఎ. పి. అప్పన్న, డి.వి. పవార్, వి.ఎల్. గౌడ, డి. పరమేశ్వరప్ప, జి. బసవనప్ప, కె. వి. సోగి, బసవరాజ్ మాగవి, జి. తమ్మన్న, వి.ఎం. పాటిల్, శ్రీమతి బసవరాజేశ్వరి.

12 మంది పాతవారికి తిరిగి స్థానం

శ్రీ నిజలింగప్ప మంత్రివర్గంలోని ఆరుగురు మంత్రులు, ఆరుగురు ఉపమంత్రులకు కొత్తమంత్రివర్గంలో తిరిగి స్థానం లభించింది.

పూర్వపుమంత్రి వర్గంలోని శ్రీ వి.డి. జెట్టి ఆయన అనుయాయులైన శ్రీ ఆర్. ఎమ్. పాటిల్, శ్రీ దేవరాజ్ జి.నారాయణగౌడులకు శ్రీపాటిల్ తనమంత్రివర్గంలో స్థానం ఇవ్వలేదు. శ్రీ జెట్టి అనుయాయులైన ఉపమంత్రులు దయాసందసాగర్, శ్రీ అబ్దుల్ గఫార్‌లకు కూడా ఈసారి అవకాశం లభించలేదు.

ఎన్నికలకు ముందు శ్రీ నిజలింగప్ప, శ్రీ పాటిల్ వర్గానికి అనుకూలుడని ప్రకటించుకొన్న శ్రీ ఎస్.ఆర్. కంఠికి కూడా కొత్త మంత్రివర్గంలో స్థానం లభించలేదు.

భారత, సింహళం వాణిజ్య చర్చలు నేడే ప్రారంభం

న్యూఢిల్లీ, మే 29 (యుఎన్ఐ)

దిగుమతి మంజాల విషయంలో ఇండియా, అన్యఅరబ్ రిపబ్లిక్, యుగస్లావియా కల్పి చుకున్న పరస్పర పాఠకాల ఒప్పంద లో వివాదం చేరే అవకాశాలున్నట్టు తెలుస్తున్నది. గతఏప్రిల్ మండి ఈ ఒప్పందం అమలులోకి వచ్చింది

భారత, సింహళం వాణిజ్యంపై రేపటిమండి చర్చలు ప్రారంభం కానున్నాయి.

500 రకాల వస్తువులకై కస్టమ్స్ మంజాలు 50 శాతం తగ్గించ వలేనని రూపొందించడం మేనని శ్రీచవాన్ వారికి స్పష్టీకరించారు.

"మౌలికసూత్రంవిషయంలోనిర్ణయం

పారిస్ నుండి స్వగ్రామానికి హఠాత్తుగా డిగాల్ పయనం

కల్లోలాలు సమసిపోయే అవకాశాలు లేకపోగా పదవీత్యాగానికి సిద్ధపడుతున్నట్టు ఊహాగానాలు

పారిస్, మే 29 (రాయిటర్, ఎ.పి)

ప్రెసిడెంట్ డిగాల్ నేడు హఠాత్తుగా పారిస్ వదలిపెట్టి స్వగ్రామం వెళ్ళారు. ఆయన భవిష్యత్తు గురించి విపరీతంగా ఊహాగానాలు జరుగుతున్నాయి.

అవసరమైతే అత్యవసరంగా సమావేశం కావడానికి సిద్ధంగా ఉండాలని కొమ్మిదిమంది సభ్యులు గల రాజ్యాంగ వ్యవహారాల మండలిని ఆదేశించినట్టు తెలుస్తున్నది, దీనినిలట్టి డిగాల్ పదవీ విరమణకు సిద్ధపడుతున్నట్టు ఊహాగానం జరుగుతున్నది.

డిగాల్ మనసులో మాట అదేనని అధ్యక్ష భవనం వారు ధృవ పరచడం లేదు. కాని, పదవీ విరమణనేపే అధ్యక్షుల రాజీనామాలు ఆమోదించడం రాజ్యాంగ వ్యవహారాల మండలి నిధులలో ఒకటని పరిశీలకులు చెబుతున్నారు.

పారిస్‌కు తూర్పుగా సుమారు 150 మైళ్ళ దూరంలో నున్న కొలంబీ విద్యూ విగ్లీస్‌కు డిగాల్ వెళ్ళారు.

మంత్రివర్గం సమావేశాన్ని అకస్మాత్తుగా రద్దు చేశారు.

డిగాల్ పారిస్‌వదలి వెళ్ళుతున్నారని వార్త తెలిసి కొందరు మంత్రులు అప్పటికే తెలిసి భవనానికి వచ్చారు

సమ్మె ఉధృతరూపందరిస్తూ దేశాన్ని ఉక్కిరిబిక్కిరిచేస్తున్న తరుణంలో ఆయన ఈ ప్రయాణం అంతర్యంఏమిటో ఆయన సలహాదారులేమీ చెప్పడంలేదు. ఆదేశకుల విరమణకు అవకాశాలు అస్థిలేక పోవడంవల్ల డిగాల్ ఆశ్చర్యకరమైన చర్య ఏదైనా గైకొనవచ్చునని ఊహాగానాలు జరుగుతున్నాయి.

జూన్ 16వ తేదీన జరుగనున్న రెఫరెండం ఫలితాలకోసం వేచి యుండకుండా వెంటనే పదవీ విరమణ చేస్తున్నట్టు డిగాల్ ప్రకటించవచ్చు.

గాలీ వర్గం ఓడిపోవచ్చునని, జనరల్ ఎన్నికలు జరపవలసి రావచ్చునని భావిస్తూనే నేషనల్ అసెంబ్లీలో విశ్వాస ప్రకటన తీర్మానం ప్రవేశపెట్టాలని డిగాల్ ప్రధాని పాంపిడూను కోరవచ్చు.

1946 జనవరిలో తన నాయకత్వానగల జాతీయవాద ప్రభుత్వం నుండి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించడానికి డిగాల్ ఇలాగే హఠాత్తుగా మధ్యరాత్రి సముద్రతీరానికి వెళ్ళి ఐదురోజులుండి వచ్చారని పరిశీలకులు గుర్తు చేస్తున్నారు

రేపు జరుగనున్న మంత్రివర్గ సమావేశానికి అధ్యక్షత వహించడానికై డిగాల్ పారిస్ తిరిగివస్తారని అధ్యక్షుభవనం అధికారులు నేడు చెప్పారు.

చట్టవిరుద్ధమైన సమావేశాలు జరగకుండా చేయడానికి పోలీసులు నిర్దాక్షిణ్యంగా వ్యవహరించగలరని ప్రభుత్వం హెచ్చరించినప్పటికీ, నేడు దేశమంతటా ప్రదర్శనలు జరపాలని కమ్యూనిస్టుల నాయకత్వంలోనున్న పెద్ద కార్మిక సంఘాల సమాఖ్యయైన జి.టి.వి జ్ఞప్తిచేసినది

ప్రదర్శన, యజమానులు, కార్మిక నాయకులు జరుపుతున్న చర్చలలో చెప్పుకోదగ్గ ఫలితమేదీ లభించకపోగా ఫ్రాన్స్‌లో సమ్మెలు ఉధృతమవుతున్నాయి

ఫ్రాన్సులోని ప్రధానమైన అణుశక్తి సంస్థలోనూ, ప్రెంచి వార్తా సంస్థ ఏజెన్స్ ఫ్రాన్స్ ప్రెసిలోనూ సిబ్బంది సమ్మె ప్రారంభించారు త్వరలోనే పసిఫిక్ మహాసముద్రంలో పరీక్షించదలచిన మొదటి ఉదజని బాంబు నిర్మాణం అణుశక్తి సంస్థలో సమ్మె ఫలితంగా ఆలస్యం కావచ్చును.

ఇతర అనేక పరిశ్రమలలోని కార్మికులు తిరస్కరించిన ఒప్పందాలను ఆమోదించడానికి బొగ్గుగనుల కార్మికులు, బ్యాంకుల సిబ్బంది అంగీకరించి

(మిగతా 4వ పేజీలో)

కోయంబత్తూరు జవళి కార్మికుల సమ్మె విరమణ

కోయంబత్తూర్ మే 29 (పి. టి. ఐ)

హింద్ మజ్దూర్ సభకమ్యూనిస్టు, స్వతంత్ర పార్టీల కార్మిక సంఘాలు మొన్న ప్రారంభించిన జవళి కార్మిక సమ్మెనునేటి ఉదయం విరమించారు. కార్మిక నిలఘాకు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురైకి మధ్య నేటిఉదయం మద్రాసులో జరిగిన ఒప్పందాన్ని పురస్కరించుకొని యీనిర్ణయం సమ్మెవిరమించారు. జవళి మిల్లులన్నీ నేటి పురయంనుండి సాధారణంగా పనిచేస్తున్నాయి.

హర్యానా మంత్రికి శాఖల కేటాయింపు

చండీగఢ్, మే 29 (యుఎన్ఐ)

హర్యానా మంత్రివర్గంలో సభ్యుడుగా నియమితులైన శ్రీ రణ్ సింగ్‌కు కార్మిక, ఉపాధి పంపిణీ శాఖలను కేటాయించారు.

ఇరాన్‌లో తీవ్ర భూకంపం

పోర్టుమోరెస్బీ మే 29 (రాయిటర్)

పశ్చిమఇరాన్ ప్రాంతంలో గత రాత్రి భూమి కంపించినట్టు మారిషస్ రేడియో వార్తా వరణ పరిశోధన కేంద్రం రికార్డు చేసినది,

ఈ నెలలో న్యూజిలాండ్‌లో కాని, జపాన్‌లోకాని వచ్చిన భూకంపనం కన్నా ఇదిచాలా ఎక్కువ తీవ్రతకలదై ఉండవచ్చునని పరిశోధన కేంద్రం ప్రధాన అధికారి డాక్టర్ డేవిడ్ డెన్‌హామ్ అన్నారు.

రేణిగుంట ప్రమాదం మృతుల సంఖ్య 13కు పెరుగుదల

తిరుపతి, మే 29 (పిటిఐ,యుఎన్ఐ)

రేణిగుంటవద్ద నిన్న సంభవించిన రైలు ప్రమాదంలో గాయపడినవారిలో మరణించడంతో మృతుల సంఖ్య 13కు పెరిగింది.

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి న్యూజిలాండ్ ప్రధాని కెయిల్ హోలియోక్ ఈ నెల 27 న వెల్లింగ్టన్ విమానాశ్రయంలో స్వాగతం చెప్పినప్పటి దృశ్యం.

భారత, న్యూజిలాండ్ సన్నిహిత సంబంధాల సాధనకై కృషి

ఉభయదేశాల ప్రధానుల సంయుక్త ప్రకటన

వెల్లింగ్టన్, మే 29 (పిటిఐ)

వాణిజ్యం పెంపొందించుకోవడానికి ఆర్థిక, సాంకేతిక, విజ్ఞానశాస్త్ర రంగాలలో ఇరుదేశాల సహకారానికి, ఉభయ దేశాలమధ్య స్నేహసంబంధాలను పటిష్టపరచుకోవడానికి భారత న్యూజిలాండ్ దేశాలు అంగీకరించాయి

ప్రధాని ఇందిరాగాంధీ న్యూజిలాండ్ పర్యటన సమాప్తి సందర్భంగా వెలువడిన సంయుక్త అధికారప్రకటన పై విధంగా పేర్కొన్నది.

ఆసియాలో శాంతియుత పరిస్థితులను రూపొందించాలనే ఆశయాన్ని ఆ ప్రకటన పునరుద్ఘాటించింది

విపత్కరమైన వియత్నామ్‌యుద్ధం త్వరలో ముగియగలదని ఉభయదేశాల ప్రధానులు ఆశాభావం వ్యక్తం చేశారు. పారిస్‌లో వియత్నామ్ శాంతి చర్చలు జరుగుతున్నందుకు వారు ఆశాభావం ప్రకటించారు.

హాంకాంగ్ చర్చలవల్ల వియత్నామ్ సమస్యకు జెనీవా ఒప్పందానికి అనుగుణంగా న్యాయమైన శాశ్వత పరిష్కారం రూపొందగలదని వారుభయులు ఆశాభావం ప్రకటించారు.

అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం సభ్యదేశంగా భారత దేశ చేస్తున్న కృషి పాలిడోయోక్ ప్రశంసించారు. ఆగ్నేయా ఆసియా శాంతి సుస్థిరతలలో భారతదేశం ప్రముఖపాత్ర వహించడం కొనసాగగలదని ఆయన ఆశాభావం ప్రకటించారు.

పాకిస్తాన్‌తో శాంతిస్నేహపూర్వక సంబంధాలను నెలకొల్పుకోవడానికి భారతదేశం చేస్తున్న కృషిని ప్రధాని ఇందిరాగాంధీ వివరించారు.

కింగ్‌కు నెహ్రూ అవార్డు ప్రదానం పట్ల ఉధాంత్ హర్షం

ఐక్యరాజ్యసమితి, మే 29 (ఎ. పి)

అంతర్జాతీయ సామరస్య సాధనకు ఇచ్చే నెహ్రూ అవార్డు తన సాగనీగ్రో నాయకుడు మార్టిన్ లూథర్ కింగ్‌కు ఇవ్వడం చాలా సమంజసంగా ఉన్నదని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ అన్నారు

టికెట్లులేని ప్రయాణీకుల వల్ల రైల్వేలకు సాలీనా 10 కోట్లనష్టం

న్యూఢిల్లీ, మే 29 (యుఎన్ఐ)

టికెట్లులేకుండాప్రయాణం చేసేవారి వల్లరైల్వేలకు సాలీనా 10 కోట్ల రూపాయలు నష్టం వస్తున్నది.

1967–68 సంవత్సరంలో రైల్వేప్రమాదాలవల్ల కోటి 80 లక్షల రూపాయల ఆస్తినష్టమైనది. 88 లక్షల రైల్వే ఆస్తులకు జరిగినది.

విమాన ప్రమాదంపై భారత ఇండోనీషియా అధికారుల దర్యాప్తు

బొంబాయి, మే 29 (యు ఎన్ ఐ)

బొంబాయి సమీపంలోని నిన్నగరుడ ఎయిర్వేస్ సంస్థకుచెందిన జెట్ విమానం కూలిపోయిన సంఘటనపై స్వయంగా దర్యాప్తు జరిపే నిమిత్తం కర్నాల్ జార్జా నాయకత్వాన ఇండోనీషియా అధికారుల బృందం నేడిక్కడ చేరుకొన్నవి

పరిమాణ కారణాలను నిర్ధారణ చేయడం భారతప్రభుత్వానికి తోడ్పడేందుకై తాము ఇక్కడికి వచ్చినట్టు జార్జా తెలిపారు. విమానంలోదళ సిబ్బంది 14 మందితోసహా 29 మంది నిన్నటి ప్రమాదంలో దుర్మరణం పాలైనారు.

విమానంలో అత్యంత ప్రధానమైన "ఫ్లైట్ రికార్డర్" యంత్రం ఉన్నదనీ, అదిలభించినప్పుడు ప్రమాదంగురించి తెలియగలదని జార్జా అన్నారు.

విమాన ప్రమాదం సంభవించినచోట పడిన 20 అడుగులలోతు గోతిని నేడు త్రవ్వడం విరుగుండ నియంత్రాలు, మృతదేహాలేమైనా ఉంటే బయటపడగలదని భారత పౌర విమానయాన అధికారి శ్రీ మల్హోత్రా అన్నారు.

నేటి మధ్యాహ్నం శ్రీ మల్హోత్రా ఇండోనీషియా అధికారుల బృందం సభ్యులు విమాన ప్రమాదస్థలానికి వెళ్ళారు.

విమానం బయలుదేరిన సుమారు 7 నిముషాలకాలంలో 10వేల అడుగుల ఎతుకు చేరుకొని ఉండుదని అంచనా వేసారు

విమానంలో లోపం హఠాత్తుగా సంభవించినందువలే పైలెట్ అదిపతుకు గురించి రేడియోద్వారా సందేశ మైనా పంపలేకపోయి ఉంటారని అయన అన్నారు.

న్యూజిలాండ్‌లో ఇందిరకు వీడ్కోలు

వెల్లింగ్టన్, మే 29 (రాయిటర్)

ప్రధాని ఇందిరాగాంధీ న్యూజిలాండ్‌లో రెండురోజుల పర్యటన ముగించుకొని నేడిక్కడ నుండి ఆస్ట్రేలియాకు బయలుదేరారు.

పెర్త్‌కు చేరిక

పెర్త్, మే 29 (రాయిటర్)

న్యూజిలాండ్ పర్యటన ముగించుకొని కొలంబోపూర్‌కు వెడుతూ నేడిక్కడికి రెండవ విద్యాయం వచ్చిన సందర్భంలో తొలిసారిగా మరింతగా ఘనంగా స్వాగతమిచ్చారు.

ఆస్ట్రేలియా పర్యటన అరుణ్‌తో కూడా ఇందిరాగాంధీ ఇక్కడవచ్చారు

పెర్త్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధానాధికారులు ప్రధాని ఇందిరాగాంధీకి అధికార పూర్వకంగా తిరిగి స్వాగతమిచ్చుట విశేషం.

పంచాంగం

గురువారం, మే 30

శ్రీ క్రోధి నామ సంవత్సర జ్యేష్ఠ శుక్ల తదియ రాత్రి గం. 7-24 నిలువరకు. తదుపరి చవితి. అర్ధరాత్రి మధ్యాహ్నం గం. 3-53 నిలువరకు. తర్వాత పునర్వసు నక్షత్రం లేదు.

దినమంతయూ సర్వసాధారణముగా శుభము.

ఉదయము ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్త్రీకార్య లేవనీకూ, క్షౌరంగ సంబంధ విషయములకూ, వ్యాపార సంబంధ విషయములకూ, గృహనిర్మాణాదియందు మార్పులకూ శుభము.

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్త్రీకార్యలేవనీకూ, బహిరంగ సభలకూ, గృహములు భూములు కొనుగోలు చేయుటకూ శుభము.

వ్యాపారరంగం:- వెండింగంగారములు నూనెలు, నూనెగింజలు, స్టాకులు, షేర్ల ధర హెచ్చును. ప్రత్తి, జనపనార యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

గురువారం, 30 మే 68

దేశ ప్రయోజనాల రక్షణకు దృఢవైఖరి అవసరం

తూర్పు మండలంలోని నదీజలాల వినియోగాన్ని గురించి భారత పాకిస్తాన్ దేశాల ప్రతినిధులు సుమారు 14 రోజులపాటు జరిపిన చర్చలు అనుకొన్నట్టుగానే విఫలమైనాయి.

చర్చలు సుహృద్భావవాతావరణంలో జరిగాయని, ముందుకూడా కొనసాగాలని సంయుక్త ప్రకటనలో ఉభయ దేశాల ప్రతినిధులు చేసిన ప్రకటనలు, సూచనలు లాంఛన ప్రాయమైనవే తప్ప వాటికి అంతగా విలువ ఉండదు.

ఈ చర్చలను పాకిస్తాన్ అలవాటు ప్రకారం రాజకీయ ప్రయోజనాల సాధనకు, ప్రచారానికి సాధనంగా ఉపయోగించుకోదలచినదే తప్ప ఉభయ దేశాలకు ప్రయోజనకరమైన పరిష్కారాన్ని కనుక్కోవడానికి కాదని తమ ప్రతినిధులుగా వారు నిపుణులను కాక్షన్ సివిల్ సర్వీస్ ఉద్యోగులను పంపడాన్నిబట్టి స్పష్టమవుతున్నది. చర్చలపట్ల పాకిస్తానీ ప్రతినిధులు చూపిన నిర్లక్ష్యభావం వారి ఉద్దేశ్యాలకు అనుగుణంగా ఉన్నది. చర్చల అనంతరం సంయుక్త ప్రకటన విడుదలచేయడం సంప్రదాయమై ఉండగా, ఒక వంక సంయుక్త ప్రకటనను రూపొందించే ప్రయత్నాలు సాగుతూ ఉండగా వారు చర్చలు విఫలమైనాయంటూ పత్రికా ప్రకటన జారీచేయడం కూడా ఈ విషయాన్నే స్పష్టపరుస్తున్నది.

నదీజలాల వినియోగాన్ని గురించి జరిపే ప్రాథమిక చర్చలలో నిపుణులకే తప్ప రాజకీయ వాదులకు, సివిల్ సర్వీసు అధికారులకు ప్రమేయం ఉండటానికి వీలులేదు. అందుచేతనే భారత ప్రభుత్వం ఈ చర్చలకు తమ తరఫున నిపుణులను పంపినది.

తూర్పు మండలంలోని అంతర్జాతీయ నదులను ఒక్కొక్కటే తీసుకుని లభ్యమయే నీటిని, వివిధ ప్రాంతాలకు అవసరమయే నీటిని లెక్కకట్టడం అవసరం. ఈ వివరాల సేకరణలో రాజకీయాలకు ప్రమేయం లేదు. కాని పాకిస్తాన్‌కు కావలసినది రాజకీయ ప్రయోజనాలే గనుక వారు వివరాల గురించిన చర్చలలో పాల్గొనడానికి సమ్మతించరు. సమ్మతించలేదు. ప్రాంతాల వివరాలు సమగ్రమైనవిగా లేవు. కాబట్టి నిపుణుల మధ్య ఇంకా చర్చలు జరగాలని భారత ప్రతినిధివర్గం సూచించగా, వివరాలు తెలుపుకోవడం చాలా జరిగినదని, ఇంకా కాలయాపన చేయకుండా సమస్యా పరిష్కారానికి పూనుకోవాలని పాకిస్తాన్ ప్రతినిధులు పట్టుబట్టారు

రాబోయే చర్చలు నిపుణుల మధ్య జరగాలని భారత ప్రతినిధివర్గం సూచించగా, సమస్యపై అప్పటికప్పుడు నిర్ణయాలు గైకొనగల వారి మధ్య జరగాలని పాకిస్తాన్ ప్రతినిధి వర్గం సూచించినది. నిర్ణయాలు గైకొనగల వారు అని అనడంలో పాకిస్తాన్ ఉద్దేశ్యం మంత్రుల స్థాయిలో చర్చలు జరగాలని కావచ్చు.

అంతేకాకుండా ఈ చర్చలతో ఏదో ఒక అంతర్జాతీయ వ్యవస్థకు ప్రోత్సాహం కల్పించాలని కూడా పాకిస్తాన్ తాపత్రయపడినట్టు కనబడుతుంది. తనకు లాభకరమగే విధంగా చర్చలు ఫలించవలసినదే తప్ప, ఇచ్చి పుచ్చుకునే ధోరణిలో వ్యవహరించడం అలవాటులేని పాకిస్తాన్ అవకాశం చిక్కినప్పుడల్లా ఈ ఆయుధాన్ని లాభసాటిగా ప్రయోగిస్తున్నది. ద్విపక్షంగా జరిగే చర్చలలో వాస్తవిక ప్రాతిపదిక లేని తమ వాదం నెగ్గదని పాకిస్తాన్‌కు తెలుసు, పైగా గతంలో ఇలా అంతర్జాతీయ వ్యవస్థ మధ్యవర్తిత్వం నెరపినప్పుడల్లా లాభపడింది పాకిస్తానే అ వ్యవస్థ ప్రపంచ బ్యాంకే కావచ్చు అంతర్జాతీయ న్యాయస్థానమే కావచ్చు. న్యాయం, ధర్మం అనే వాటిలో మితిమీరిన నమ్మకంవల్ల భారత దేశం అదివరకు చాలా నష్టపోయినది అంతర్జాతీయ స్థాయిలో జరిగే పరిష్కారాలపై నా రాజకీయాలు ప్రాతిపదికగా జరుగుతాయే తప్ప న్యాయదృష్టితో జరగనిది అదివరకు చాలాసార్లు రుజువైనది.

ప్రపంచానికి శాంతియుత సహజీవన సిద్ధాంతాన్ని కానుకగా ఇచ్చిన మన భారత దేశానికి అదేమీ ఖర్చుమోకాని అంతర్జాతీయ వ్యవస్థలోఅగ్రాసనాధిపత్యం వహిస్తున్న వారెవ్వరి సానుభూతి లభించడం లేదు, ఇది మన వైదేశిక నీతి లోపమే కావచ్చు.

కనుక మన దేశ ప్రయోజనాలను కాపాడుకోవలసిన బాధ్యత పూర్తిగా మనపైనే పడుతున్నది. తనకుమాలిన ధర్మం లేదు. బూటకపు సిద్ధాంతాలపై అనవసరమైన మోజు పెట్టుకోకా భారత ప్రభుత్వం కనీసం ఈ నదీజలాల పంపిణీ సమస్య విషయంలోనైనా దృఢవైఖరిని అవలంబించి దేశ ప్రయోజనాలను కాపాడుకోవాలి.

ప్రత్యర్థుల అణచివేతలో మావోవర్గ వైఫల్యం

ప్రస్తుత చివరి భాగంలో చైనా పత్రికలు, మావో సె-టుంగ్ "బూర్జువా"ను వ్యతిరేకించారనే ఆరోపణలు చేయబడిన పార్టీ నాయకుల ప్రభుత్వ ఉద్యోగుల "కేసుల పునర్విచారణ"ను వ్యతిరేకిస్తూ ఒక ఉద్యమాన్ని ప్రారంభించాయి. ఈ నిందితులను కాపాడడానికి ప్రయత్నించిన ప్రస్తుత నాయకులలో కొందరుకూడా ఈ దండయాత్రకు గురి అగుదురు. "రివిజనిస్టు విధాన్ని కడిగి వేయండి" "నిటలో పడ్డ కుక్కలను చంపివేయండి" అనే నినాదాలతో ఈ ఉద్యమం కొనసాగింపబడుతోంది. చైనా పత్రికలలోని వార్తలను వివిధ సందర్భాలలో గోడలమీద అతికించబడిన పోస్టర్లనుబట్టి చూస్తే "సాంస్కృతిక విప్లవం"లో వచ్చిన ఈ కొత్త పరిణామానికి దారితీసిన కారణాలు ఈ విధంగా వున్నట్టు కనబడుతుంది

మొదటిదశలో రెడ్ గార్డులూ విప్లవ తిరుగుబాటుదారూ పార్టీ సంస్థానూ ప్రభుత్వ కార్యనిర్వాహక సంస్థనూ ధ్వంసంచేశారు గణకీయమైన అనుభవం గల కార్యకర్తలు అవమానింపబడి పదవులనుండి తొలగింపబడ్డారు. కాని వారి స్థానాన్ని రెడ్ గార్డులూ విప్లవ తిరుగుబాటుదార్లూ ఆక్రమించలేకపోయారని ఎవితమే రుజువుపరిచింది ఆర్థిక వ్యవస్థను నడిపే యోగ్యతగల వారు లేక పోడమనేది వెంటనే బయటపడింది చైనాలో పారిశ్రామిక ఉత్పత్తి తొగ్గు ఉత్పత్తి సగానికి సగం తగ్గిపోయాయని ఇటీవల చైనా ప్రధాని చౌ ఎన్ లై అంగీకరించాడు. వ్యవసాయానికి కూడా పెద్ద దెబ్బ తగిలినట్టు తెలుస్తున్నది. చాలామంది రైతులు ఇదివరలో ప్రభుత్వానికిస్తూ వుండిన ధాన్యాన్ని ఇప్పుడు మార్కెట్ ధర కంటే తక్కువ వెలకే అమ్మివేస్తున్నారని చైనా పత్రికలు ఎక్కువ తరచుగా రాస్తున్నాయి.

చైనా ఆర్థిక వ్యవస్థ కూలిపోకుండా కాపాడే సమస్యపై జరిగిన పోరాటం మావో సె-టుంగ్ ముఠాలో చీలికకు దారితీసింది. క్రిందటి సంవత్సరాంతంలో పశ్చిమ దేశాల పత్రికలు, జపాను పత్రికలు, ఆ పోరాటంలో చౌ ఎన్ లై నాయకత్వాన్నున్న "మాడరేట్స్"కే పైచేయిగా వుందని రాశాయి రెడ్ గార్డ్ చర్యలు కొంతపరిమితం చేయబడాలని వారివాదన. సంకుకుబడిగల సైనికాధికారులు చౌ ఎన్ లైని బలపర్చినట్టు రుజువులున్నాయి. "సాంస్కృతిక విప్లవ వ్యవహారాలను చూసే ముఠాలో తిరిగి వాదులు సైన్యంలో కూడా ప్రచారాన్ని ప్రారంభించడ వారికి అసంతృప్తి కలిగించింది రెడ్ గార్డ్ ఉద్యమాన్ని ఇంకా తిరస్కరించాలని వాదించే "విప్లవవాదులు" పక్కకు నెట్టివేయబడ్డారు, ఈ తిరస్కారాదులకు చెన్ పోటా చియాంగ్ చింగ్‌లు నాయకత్వం వహిస్తున్నారు,

ఈ తిరస్కారాదులను పక్కకు నెట్టివేయడమే ఇదివరలో అవమానించబడిన కార్యకర్తలను తిరిగి యథాస్థానాలలో చేర్చుతూవారిని ఉద్యమానికి దారితీసిందనుకోవచ్చు. సైన్యం చేతి దిగువన నడపబడింది. ఇదంతా లోపున్న రాజీ స్వభావాన్ని కప్పిపుచ్చడానికి మావోముఠా "మావో సె-టుంగ్ శిక్షణలచే మోసగింపబడి తిరుగుబాటు తమ తప్పు తెలుసుకున్న కార్యకర్తలను క్షమించాలి" అనే నినాదంతో ప్రచారం పొరలించింది.

ఈ ఉద్యమం ఏ సాయిని అందుకుందో కంటే తక్కువ వెలకే అమ్మివేస్తున్నారని చైనా పత్రికలు ఎక్కువ తరచుగా రాస్తున్నాయి.

కోదాడులో సాంద్ర వ్యవసాయ పథకం అమలుకై అభ్యర్థన

కోదాడు సమితి తీర్మానం

కోదాడు, మే 29

కోదాడు పంచాయతి సమితి సర్వసభ్య సమావేశం శ్రీ కె. జితేంద్రరెడ్డి అధ్యక్షతన జరిగినది.

సమితి అభివృద్ధి కార్యక్రమాలను బి.డి.ఓ. మోహనరావు, సమితి అధ్యక్షులు వాగార్జునసాగరు ఎడమకాలువ ఆయకట్టుప్రాంతం వెనుకబడిన ప్రాంతం 1967-68యందు లక్ష ఎకరములకునీరు అందజేయనైనది. 1968-69లోమూడు లక్షల ఎకరాలకు నీరు అందచేయాలని సంకల్పించింది. నీరు ఇవ్వబోయే తొలిసారి తర్వరలోనే ప్రజలు భూమిని చదును చేసుకొని అధికోత్పత్తి పొందేటందానికి కృషి చేయుటకు ముందుకు వచ్చారు. భారత దేశమందు ముప్పైనాలుగు సంవత్సరాలలోయ ప్రాజెక్టులు దు ఇంత పెద్ద విస్తీర్ణం ప్రదేశములో సాగునీరు లేదు సాగరు ప్రాజెక్టు యందలి రైతుల ఉత్సాహమునకు అదికార్యాచరణ కాని అతి ప్రాచీన వ్యవసాయ పద్ధతులలోనే. చేటికి ఆయకట్టు, సాగు జరుగుతున్నది సాంద్ర వ్యవసాయ పథకమును ప్రవేశపెట్టి అదనపు సౌకర్యములు కలిగి పై ఉత్పత్తిని ఆనుమడింపచేయడానికి అవకాశముంటుంది కావున సాంద్రవ్యవసాయ పథకమును ఎడమకాలువ ఆయకట్టు ప్రాంతమునందు వెంటనే ప్రవేశపెట్టుటకు ప్రభుత్వమును అభ్యర్థిస్తూ సమితి అధ్యక్షులు తీర్మానము ప్రవేశపెట్టారు సభ్యులు ఏకగ్రీవముగా ఆమోదించారు తలా పరిషత్ అధ్యక్షులు నల్లగొండజిల్లాలోని కరువు నివారణ కార్యక్రమములను వివరించారు శ్రీ అక్కిరాజు రామదేవరావు (కాసన సత్యులు) కోదాడులో కాలేజి స్థాపనార్థముపర్యవేక్షణ విశేషానందవిద్యా సమితి ఇప్పటివరకు సాధించిన అభివృద్ధిని వివరించారు కాలేజి స్థానానికు తోడ్పడుటకు విజ్ఞప్తి చేశారు

సిరిసిల్లలో జనసంఘ నాయకుల పర్యటన

సిరిసిల్ల, మే 29

సిరిసిల్ల తాలూకాలో పి. మాణిక్యరెడ్డి అధ్యక్షతలో జనసంఘం బృందం కార్యక్రమాలు సిరిసిల్ల, తిమ్మాపురం, మానేరు ప్రాంతాలలో కొన్ని గ్రామాలు పర్యటించి జనసంఘ సభయాలను ప్రభోధించారు. యీనెల 30న శుక్రవారం అఖిల భారత జనసంఘనాయకులు యస్.డి. తర్కర్ కరీంనగర్‌లో బహిరంగసభలో ఉపన్యసిస్తారు. ప్రజలు కరీంగా పాల్గొని నిధిసమర్పణలో సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

24 పరగణాల జిల్లాలో తుపానువల్ల సలుగురి మరణం

కలకత్తా, మే 29 (పి.టి.ఐ)

బురుద్వాన్. 24 పరగణాల జిల్లాలో తుపానువల్ల నిన్న నలుగురు మరణించారని నేడక్కడకు సమాచారం అందినది.

24 పరగణాల జిల్లాలో నిన్నవీచిన తుపానువల్ల మట్టిగోడల ఇలు ఒకటి కూలగా ముగురు మరణించారు. ఒక లోగ్గుగని కార్మికుడు కూడా మరణించాడు. పలువురికి గాయాలు తగిలాయి.

కలకత్తా ఉత్తర శివార్లలో విద్యుత్ శక్తి సరఫరా చాలాసేపు నిలిచిపోయినది టెలిఫోన్ సౌకర్యాలకు కూడా అంతరాయం కలిగినది.

దొంగరవాణా చేస్తున్న 432 కిలోల వెండి స్వాధీనం

బొంబాయి, మే 29 (యు.ఎన్.ఐ)

బొంబాయిలోని పోర్టు ప్రాంతంలో రెండు మోటారు లారీల నుండి నేటి తెల్లవారుఝామున 6 లక్షల రూపాయల విలువగల సైలాన్ బారాలను పెరిశాట్ వస్త్రాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

పోలీసులు వారిని చుట్టుముట్టే సరికి యీ లారీలలో దొంగవరుసుల ఎగుమతి చేస్తున్నారు. పోలీసులను చూడగానే లారీల డ్రైవర్లు క్లీనర్లు పారిపోయారు.

సైలాన్ బారాల పెట్టెలు 71, పెరిశాట్ వస్త్రాలు 30, బరువు తీసు 1100 ఉన్నాయి

మరో చోటలో అనీతి నిరోధకశాఖ అధికారులు 432 కిలోల బరువుతూగే 14 వెండి దిమ్మెలను స్వాధీనం చేసుకున్నారు,

దక్షిణబొంబాయిలో ఒక చిన్నకారు నుండి స్వాధీనం చేసుకున్న యీ దిమ్మెల వెల 2 లక్షల 60వేల రూపాయలవరకు ఉన్నది

కారుడ్రైవర్‌ను పోలీసులు అరెస్టు చేసారు.

విదేశాలకుపంపే ఉత్తరాలకు తపాలా రేట్ల సవరణ

న్యూఢిల్లీ, మే 29

విదేశాలకు పంపబడే ఉత్తరాలు తపాలా రేట్లను తపాలా రుసుమును, జూన్ 5న తేదీనుంచి సవరిస్తున్నారు.

సముద్ర మార్గాన పంపబడే ఉత్తరాలకు దాని బరువు 20 గ్రాములకు మించకుండా వుంటే 75 పైసలు తీసుకుంటారు దాని బరువు అంతకు మించి నట్టయితే అదనపు బరువుకుగాను ప్రతి 20 గ్రాములకు 45 పైసలు వసూలు చెల్లించాలి ముద్రించబడిన పత్రికలకు వాటిబరువులో మొదటి 50 గ్రాములకు 40 పైసలు అదనంగా వుంటే బరువుకు ప్రతి 50 గ్రాములకు 20 పైసలు చొప్పున వసూలు చేస్తారు.

రిజిస్టర్ పోస్టు ద్వారా పంపబడే వార్తా పత్రికల విషయంలో ఇంతవరకు అమలుజరుగుతున్న సౌకర్యాలను ఇప్పుడుసమకూరుస్తారు. సవరించిన రేట్లు ప్రకారం, రిజిస్టర్ పోస్టు ద్వారా పంపబడే వార్తా పత్రికలకు మొదటి 50 గ్రాములకు బరువుకు 21 పైసలు అదనంగా వుండే బరువుకు ప్రతి 51 గ్రాములకు 11 పైసలు వసూలు చేస్తారు. సమూనా బంగీలకు, మిశ్రమ బంగీలకు, ముద్రి చబడిన పత్రికలకుతీసుకునే చార్జీలనే. అయితే బంగీ ఒక్కటికి కనీసం-75 పైసలు తగ్గకుండా వసూలుచేస్తారు.

చిన్న బంగీలకు దానిబరువును బట్టి ప్రతి 51 గ్రాములకు 40 పైసలు చొప్పున, అయితే బంగీ ఒక్కటికి కనీసం 50 పైసలుతగ్గకు డకుండేటుకుంటారు

ఇన్‌స్యూర్ చేసిన పెట్టెలకు బాటి బరువులో మొదటి 250 గ్రాములకు 3 రూపాయలు. అదనపు బరువులో ప్రతి 50 గ్రాములకు 60 పైసలు చొప్పున వసూలుచేస్తారు.

నేపాళ పాకిస్తాన్ నేపాల్, భూటాన్ దేశాలకుపంపే ఉత్తరాలకు ఈ దేశంలో వివిధ ప్రాంతాలకూ పంపబడే ఉత్తరాలకు తీసుకునే రేట్లు సవరణే వసూలుచేస్తారు. అయితే నేపాల్ భూటాన్ దేశాలకు, తపాలు విమానాల ద్వారా పంపుకొనే

విమానాల ద్వారా పంపబడే ఉత్తరాలకు బంగీలకు చెల్లించవలసిన సర్చార్జీలలో మార్పులు ఉదు, అయితే, తపాలా కార్డులు, ఏదో గ్రామముల విషయంలో తపాలా రుసుమును సర్ కాయిల్ రుసుమును ఈ క్రింద సూచించిన విధంగా సవరిస్తున్నారు,

నేపాళానికి. పాకిస్తాన్‌కు విమానాల ద్వారా పంపబడే ఉత్తరాలకు 20 పైసలు ఏరోగ్రాములకు 25 పైసలు వసూలు చేస్తారు అదేవిధంగా అఫ్ఘనిస్తాన్‌కు బర్మాకు పంపే ఉత్తరాలకు 60 పైసలు ఏరోగ్రాములకు 65 పైసలు ఇతర ప్రాంతాలకు పంపబడే ఉత్తరాలకు 75 పైసలు. ఏరోగ్రాములకు 85 పైసలు తీసుకుంటారు. విదేశాలకు పంపబడే "ఎక్స్‌ప్రెస్ డెలివరీ" వస్తువులకు 75 పైసలు చెల్లించాలి నేపాల్, భూటాన్ పాకిస్తాన్ దేశాలకు పంపే "ఎక్స్‌ప్రెస్ డెలివరీ" ఉత్తరాలకు 40 పైసలు చెల్లించాలి. ఎక్కువ రిజిస్ట్రేషన్ రుసుమును కూడా సవరిస్తున్నారు,

తెలుగు రచయితల మహాసభల కార్యక్రమం

హైదరాబాద్, మే 29

జాతీయ అఖిలభారత తెలుగు రచయితల మహాసభలను కేంద్రవాణాశాఖ మంత్రి డాక్టర్ సి. కె. ఆర్. సి రావు మే 31వతేదీ సాయంత్రం గోగర్ తలకురవీంద్ర భారతిలో ప్రారంభిస్తారు

లోగడ, అఖిలభారత తెలుగురచయితల మహాసభ జాతీయ రక్షణపై నిర్వహించిన విశాలకళా పోటీలో ప్రథమ బహుమతి విజేత శ్రీ మద్దాలి ప్రభాకరరావుకు వర్కింగ్ కమిటీ అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్యబహుమతిఅందజేస్తారు. విదేశీరాయభార కార్యాలయాలు, ఇచ్చిన బహుమతి పుస్తకాలను కూడా ప్రారంభోత్సవసభలో పాల్గొనే ప్రముఖులకు శ్రీ సంజీవయ్య అందజేస్తారు.

జూన్ 1,2 ఈ రెండు రోజుల కార్యక్రమాలపూర్తి వివరాలివి:-

సాహిత్యగోష్ఠులు పుస్తక ప్రదర్శన ప్రదర్శనం బొగ్గలకుంటలోనే ఆంధ్ర సారస్వత పరిషత్తు భవనాలలోని జరుగుతాయి. జూన్ 1వ తేదీశనివారం ఉదయం 8-30 గంటలకు తెలుగుభాష వేటిసమస్యలు, అవసరాలు" అనేవిషయంపై శ్రీ భద్రిరాజుకృష్ణమూర్తి అధ్యక్షతన జరిగే సదస్సును శ్రీయం ఆర్. అప్పారావు ప్రారంభిస్తారు శ్రీయుతులు వసంతరావు వెంకటరావు విజయనగరం)వావిలాల గోపాలకృష్ణయ్య తైనవల్లిపాలెం డ మాధవశర్మ హైదరాబాద్ డాక్టర్ బి రామరాజు వరంగల్ డా॥ దివాకర్ల వెంకటావధాని (హైదరాబాద్) బి. వి సూర్యనారాయణ (తెనాలి) చల్లా రాధాకృష్ణశర్మ (మద్రాసు) వజ్ఝల వెంకటేశ్వర్లు (జయపూర్) శ్రీమతి పరిమళా సోమేశ్వర్ (హైదరాబాద్) సదస్యులు పాల్గొంటారు. శ్రీ భాగవతుల సదాశివశాస్త్రి సమావేశకర్త ఉదయం 11 గంటలకు "నేటి రచనలలో కొత్త పోకడలు. వాదప్రతివాదం" అనే విషయంపై శ్రీ ముదుకృష్ణ అధ్యక్షతన జరిగే గోష్ఠిని శ్రీ కుందుర్తి ఆంజనేయులు ప్రారంభిస్తారు. వక్తలుగా శ్రీయుతులు నిడదవోలు వేంకటరావు బి గమూర్తి ప్రభృతి శ్రీ రామమూర్తి శ్రీ చంద్రమౌళి కప్పగంతుల మల్లికార్జునరావు తదితరులు పాల్గొంటారు. సమావేశకర్త శ్రీ మతి అదేపల్లి వివేకానందదేవి (రాజమండ్రి)

మధ్యాహ్నం 2-30 గంటలకు శ్రీమతి కాశుకూరి ఇందిరాధనశాస్త్రి అధ్యక్షతన జరిగే "భారతీయ భాషల నవీన్యు"ను శ్రీ గోపాలరావు ఎక్బోటే ప్రారంభిస్తారు. శ్రీ గుంటూరు శేషేంద్రశర్మ (హైదరాబాద్) సమావేశకర్త తెలుగు శ్రీ డి. ఆనేయులు (మద్రాసు) సమిశము. శ్రీమతి ఎం ఎస్ కమల (మద్రాసు) మరాఠీ ఆర్. బి. జోషీ (లోనావాలా) కన్నడము: శ్రీయుతులు జి.ఎస్. మూర్తి(భద్రావతి) శ్రీ. సుబ్బరామప్ప (మైసూర్) ఉర్దూ: శ్రీ మసూద్ హుసేన్‌ఖాన్ (హైదరాబాద్) హిందీ: డాక్టర్ రామనిరంజన్ పాండే (హైదరాబాద్) సంస్కృతం: శ్రీ పి. రామచంద్రుడు (హైదరాబాద్) తదితరులు పాల్గొంటారు. రాత్రి 8-30 గంటలకు శ్రీ దాశరథి (మద్రాసు) అధ్యక్షతన జరిగే కవిసమ్మేళనాన్ని శ్రీ జానువా (గుంటూరు) ప్రారంభిస్తారు.

సమావేశకర్త శ్రీ టి. వి. భద్రిరాజు (హైదరాబాద్)

జూన్ 2వ తేదీ ఆదివారం ఉదయం 8-30 గంటలకు "తెలుగు సాహిత్య విమర్శ స్వభావ స్వరూపాలు" అనే విషయంపై శ్రీ ఆర్. ఎస్. సుదర్శనం (విజయవాడ) అధ్యక్షతన జరిగే గోష్ఠిని శాసనసమండలి ఉపాధ్యక్షులు శ్రీ మాదోడపూడి అనందం (హైదరాబాద్) ప్రారంభిస్తారు. వక్తలు శ్రీయుతులు ఆంధ్ర (మద్రాసు) జి ఎస్. రెడి (తిరుపతి) డా॥ ఎస్. వి ఎస్. రావు (మైసూర్) నండూరి విఠల్. ముదిగొండ వీరభద్రశాస్త్రి కేతవరపు రామకోటిశాస్త్రి, కప్పగంతుల లక్ష్మణశాస్త్రి డా॥ ఎ. ఎస్. ఆర్. అప్పారావు తదితరులు సమావేశకర్త శ్రీ పి సూర్యనారాయణమూర్తి.

ఉదయం 11 గంటలకు శ్రీ కేవుపల్లి రామానుజరావు (హైదరాబాద్) అధ్యక్షతన "ప్రాచీన సాహిత్యలో శాశ్వత విలువలుకల గ్రంథాలున్నట్టుగా ఆధునిక సాహిత్యలో ఉన్నాయా" అనే విషయంపై జరిగే గోష్ఠిని ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ నూతక్కి రామశేషయ్య ప్రారంభిస్తారు. సమావేశకర్త: డాక్టర్ అరిపిరాల విశ్వం.

వక్తలు! డాక్టర్ సి. నారాయణరెడ్డి శ్రీయుతులు నిడుదవోలు వెంకటరావు, వేలూరి సుబ్బాచారి, ఖండవల్లి లక్ష్మీరంజనం, శాంతా అడపా రామకృష్ణారావు. శ్రీమతి సి. ఆనందారామం, కుమారి వాసిరెడ్డి సీతాదేవి తదితరులు.

మధ్యాహ్నం 2-30 గంటలకు అనధికార కౌన్సిల్ సమావేశం అధ్యక్షులు: శ్రీ పి. వి. రాఘవరావు (కార్యవర్గ ఉపాధ్యక్షులు.

మధ్యాహ్నం 3 గంటలకు ప్రతినిధుల సమావేశం అధ్యక్షులు: శ్రీ బోయి భీమన్న (కార్యవర్గ ఉపాధ్యక్షులు

సాయంత్రం 6-30 గంటలకు ముగింపు సమావేశం అధ్యక్షులు: శ్రీ సోమంచి యజ్ఞన్న శాస్త్రి (కార్యవర్గ ఉపాధ్యక్షులు ముఖ్యఅతిథి: మార్క్ ముల్లర్ భవన్ డైరెక్టర్ డా॥ జి. వి. సుబ్బారావు వక్తలు:- మారిషస్ ప్రతినిధులు శ్రీ విద్యాలయాల, అకాడమీల ప్రతినిధులు రాష్ట్రేతరాంధ్రులు సమాన్యనిధులు విదేశీ ప్రతినిధులైన మారిషస్ ఆంధ్ర మహాసభ సభ్యులకు బహుమతి పుస్తకాలు మొదలైనవి అందజేయబడతాయి

రాత్రి 9-30 గంటలకు వినోదకార్యక్రమ: సంగీత వేదిక, నృత్యం జరుగుతాయి.

రాజస్థాన్ యూనివర్సిటీ కరెస్పాండెన్స్ కోర్సు

జైపూర్, మే 29 (యు ఎన్. ఐ)

వచ్చే జూలై నుండి రాజస్థాన్ యూనివర్సిటీ కరెస్పాండెన్స్ కోర్సు ప్రవేశ పెడుతున్నది. భారత దేశంలోని ఏప్రాంతం లో ఉన్నవారైనా కోర్సులో చేరవచ్చు ఈ పథకానికి యూనివర్సిటీ గ్రాంట్ల కమిషన్ సహాయ మిస్తుంది

ఓనవాణి

ఆంధ్ర,తెలంగాణాలలో వైద్యుల రిజిస్ట్రేషన్

ఆర్యా

26-5-68 తేదీనాటి ఆంధ్రభూమిలో జనవాణి శీర్షికలోని శ్రీ వై.డి.రెడ్డి ఒక లేఖవ్రాస్తూ "ఇండియన్ మెడిసిన్ అకాడమీ" రైర్మన్ డాక్టర్ "కే సత్యనారాయణస్వామి తెలంగాణా ఆంధ్రీ విభేదములు సృష్టిస్తున్నట్టు పేర్కొన్నారు. వారు 18-5-68 నాటి ఆంధ్రభూమి పత్రికలో తెలంగాణా వైద్యులకు ఆంధ్ర రిజిస్ట్రేషన్ అనేశీర్షికలోని ప్రచురించిన వారాను జాగ్రత్తగా చదవకుండానే పై లేఖను వ్రాశారని వారుఅరోపించిన ఆరోపణలు కేవలం కల్పితాలని, ఆంధ్రప్రాంతంలో వైద్యులకు ఉన్న సౌకర్యాలు తెలంగాణావారికి అనువర్తింప జేయకుండా ఉండడానికి తెలంగాణా ప్రాంతంలో రిజిస్ట్రేషన్ పొందే వారిసంఖ్య ఆంధ్రలో సమానంగా పెరగకుండా ఉండాలని, ఏదోఒక కారణం అరోపిస్తూ తమ ఆంధ్రత్వాన్ని నిరూపించుకున్నారని నేనుభావిస్తున్నాను.

16-5-68 తేదిన శ్రీ ధన్వంతరి నిలయంలోజరిగిన సమావేశ లో పాల్గొన్న వారిలో కేవలం ఒకరు "ఆంధ్రప్రదేశ్ అవతరించిన నాటినుండి చేట్టవరకు రాష్ట్రంలో తెలంగాణా ప్రాంతమునకు లోర్డ్‌ఆఫ్ ఇండియన్ మెడిసన్ (1212వ) అని ఆంధ్రప్రాంతానికి" ఆంధ్రలోర్డు ఫర్ ఆయుర్వేద, అండ్ హోమియోపతి (1966)అని ఒకేరాష్ట్రంలోనిలయం వేద యూనివర్సిటీలో వైద్యులకు రెండు శాఖలనాలుఉన్నవి. ఈ రెండుశాఖలలో ఒక ప్రాంతంవారికున్న సౌకర్యాలు మరోప్రాంతం వారికిలేవు అనేది అసలు చర్చలలో ముఖ్యత్వాన్ని అక్రమించినది. ఆ ప్రదేశ్ 50వ నాటిన వారికి పలాటిపరీక్షలులేకుండా రిజిస్ట్రేషన్ పొందే అవకాశాలున్నాయి అట్లాగే పెద్దవారికి వర్మనెంట్ రిజిస్ట్రేషన్, పిన్నవయస్సు కలవారికి కేవలం పీజు కట్టినంత మాత్రాన నే ఎలాటి పరీక్షలు లేకుండా ప్రొవిజనల్ రిజిస్ట్రేషన్లు పొందుతున్నారు. ఇందు వల్ల ఆంధ్ర ప్రాంతంలో రిజిస్ట్రేషన్ పొందిన వారి సంఖ్య ఎక్కువగా ఉండటం వల్ల తెలంగాణ లో అనిశ్చిత ఎగటం వల్ల ముమ్మందు పర్యవసించే లోపలలో తెలంగాణాకు సభ్యుల సంఖ్య తగ్గవచ్చు కాబట్టి తెలంగాణా వారికి కూడాపై సౌకర్యాలు కావాలని కోరటం సమస్యలు కోరటం వల్ల ప్రాంతీయ విభేదాలు రేకెత్తినువారని శ్రీ రెడ్డి ఆరోపించడం బూటకపు ప్రచారం చేయడం విచారకరం శ్రీ రెడ్డి తమ లేఖలో వెల్లడించిన అభిప్రాయాలు కేవలం సంకుచితగాను ప్రాంతీయదురభిమానముల రేకెత్తించేవిగా ఉన్నటువారి లేఖలో 3,4,5, పేరాలు చదివిన వారికి తప్పకుండా విదితం కాగలదు.

"ఇండియన్ మెడిసిన్ ఎకాడమీ వారి కార్యక్రమాలు కేవలం తెలంగాణా, ఆంధ్రప్రాంతములకు లేక, ఆంధ్రప్రదేశ్ వరకే పరిమితమైనవిగావు దేశ లోని విభిన్న ప్రాంతములలోప్రాంతీయ సమావేశముల నేర్పరిచి, తద్వారా ఆయా ప్రాంతీయవైద్యుల అవసరములనుపరిశీలించి దేశస్థాయిలోపిలె తే అంతర్జాతీయ స్థాయిలో ఆయుర్వేదయునానీహోమియోపతి వైద్యుల వైద్యములయొక్క విశిష్టతలచాటుటకు సైవైద్యాన్ని లోని అనుసంధానముగా తెలియాన్ని అభివృద్ధి చెద్యకుటంబాలకు రక్షణ కల్పించాలని ఈ వైద్య విధానాలపట్ల ప్రజలు విశేషంగా ఆకర్షించబడాలనేధ్యేయ తో "ఇండియన్ మెడిసిన్ ఎకాడమీ సంస్థ" పురోగమించుటకు ప్రాంతీయ సమావేశములు నేర్పాటుచేయటం అనేటంలో విశేషం కన్పించదు కావున శ్రీ రెడ్డి ఇండియన్ మెడిసిన్ ఎకాడమీపై మోపిన నిందను ఉపసంహరించుకొని" తెలంగాణా ప్రాంతీయ వైద్య సమ్మేళనములకు తమిళ సేవకులు వారి సంస్థ పేరును జాపాడుకుంటారని ఆశిస్తున్నాను

పండితి ఎమ్. చక్రపాణి
హైదరాబాద్.

* * *

జడ్చెర్ల బస్సుస్టాండ్ స్థలం మార్పు

ఆర్యా,

జడ్చెర్ల లోప్రస్తుతం రైల్వేస్టేషన్ ఎదుటనే ఉన్న బస్సుస్టాండును పోలీసు స్టేషన్ పక్కనే ఉన్న కౌంటీ సమీపంలోని స్థలానికి మార్చనున్నట్టు తెలుస్తున్నది

ప్రస్తుతపు బస్సుస్టాండును రెండు మైళ్ళదూరం లోని స్థలానికి మార్చడం వల్ల ఇక్కడి మార్కెట్‌కు దూర ప



కల్వకుర్తి తాలూకా తాండ్ర గ్రామంలో వ్యవసాయదారులకు కంపోస్టు కందకాలను ఎలా సిద్ధం చేయాలో అధికారులు వివరించేస్తున్న దృశ్యం (పై చిత్రం), "ఐ. ఆర్ -8" అనేరకం వరివారు నాటుతున్న దృశ్యం (దిగువ చిత్రం)

మహాబూబ్ నగర్ జిల్లాలో ఆహారం కొరతతీర్చే సమగ్ర పథకం

('ఆంధ్రభూమి' ప్రతినిధి)

ఏడేళ్లుగా ఆహారానికి వరుసగా కరువుకు గురియవుతున్న మహబూబ్ నగర్ జిల్లాలో ఈ కొరత తీర్చడానికి వచ్చే ఖరీఫ్ పంటకాలంలో 34740 టన్నుల ఆహారధాన్యాలను అదనంగా పండించడానికి జిల్లా అభివృద్ధి బోర్డు సమగ్రమైన పథకం రూపొందించినది.

వ్యవసాయ కృషిలో రైతులు అన్ని విధాలా తోడ్పడడానికి గ్రామ స్థాయిలో, నిర్దిష్టమైన చర్యలు గైకొంటున్నారు.

ఈ జిల్లా జనాభాలో బాలుగింట మూడు వంతులు వ్యవసాయ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. పాత వ్యవసాయ పద్ధతుల స్థానే కొత్త పద్ధతులను ప్రవేశపెట్టటంద్వారా విప్లవాత్మకమైన మార్పులు తీసుకొని రావడం పైనే గ్రామీణ ప్రజల భవిష్యత్తు ఆధారపడి ఉన్నది.

ఈ జిల్లాగుండా ప్రవహించే రెండు జీవనదులు కృష్ణ, తుంగభద్ర జలాలు శిశువుకుదక్కని స్వస్వంలా ఈ జిల్లాలో ఏప్రాంతం ప్రజలకు కూడా వినియోగపడటంలేదు. కాబట్టి చిన్నతరహా నీటి వనరులను, భూగర్భ జలాలను వినియోగించడం తప్పనిసరే మార్గంలేదు.

ఇన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ నిరుటి కంటే ఈయేడాది ఖరీఫ్ పంటకాలంలో 12 శాతం అధికంగా ఆహార ధాన్యాలు పండించడానికి జిల్లాలోని 16పంచాయతీ సమితులు కృతనిశ్చయంతో చర్యలు గైకొంటున్నాయి.

ఎవరో కొందరు రైతులు అధికోత్పత్తి రకాల్లు సాధించడంకాక జిల్లామొత్తం మీద ఆహారధాన్యాల ఉత్పత్తిలో అభివృద్ధి సాధించడమే ఖరీఫ్ పథకం లక్ష్యమని జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ కె. శ్రీ రెడ్డి అన్నారు.

జిలాలో ఎక్కడ ఉత్పత్తి తక్కువగా వున్నదీ, తీక్కడ ఉత్పత్తి మామూలుస్థాయిలో ఉన్నదీ తొలుత పరిశీలించి తెలుసుకొని అయా ప్రాంతాల రైతులకు, అవసరానుబట్టి అధికోత్పత్తి చర్యలను సూచిస్తున్నారు.

వ్యవసాయరంగంలో అధికోత్పత్తి సాధనకు ఇంతవరకు 10 పంచాయతి సమితి స్థాయిలోనే పథకాలు రూపొందించారు, ఇటీవల గ్రామ స్థాయిలో పథకాలు రూపొందించడం ప్రారంభించారు, కాని ఇప్పుడు అధికోత్పత్తి ప్రాంతాలు, సగటు ఉత్పత్తిసాధిస్తున్న ప్రాంతాలు తక్కువ ఉత్పత్తి ప్రాంతాలుగా విభజించి పథకాలు రూపొందిస్తున్నారు.

పంచాయతి సమితి అధ్యక్షులు, గ్రామ పంచాయతీ అధ్యక్షులు, అధికారులు. రైతులను సంప్రదించి వారివలహా పథకాలను రూపొందిస్తున్నారు కాబట్టి పథకాల అమలులో వీరందరూ ఉత్సాహంతోపాల్గొనినిజయవంతం చేస్తారనే విశ్వాసం వర్ధిదినది.

అధికరాబడి ఇచ్చే విత్తనాలను వినియోగించాలని సాంద్ర వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని రైతులను ప్రోత్సహించి వారికి తగు సహాయం అందజేసి ఎకరా సగటు ఉత్పత్తిని పెంచడంపైనే అధికోత్పత్తి పథకం జయాపజయాలు ఆధారపడి ఉన్నది.

దీర్ఘకాలికపంటలస్థానేస్వల్పకాలంలో ఫలితం ఇచ్చేపంటలను పండించడం అధికరాబడిఇచ్చేరకంవంగడాలనువినియోగించడం సాగుకు పీటనిపొదుపుగావాడుకొనడం రైతులకు చేర్పుతారు.

యేడాదికి ఒకపంటపండించే పొలంలో రెండు పంటలు, రెండుపంటలు పండించే పొలంలో మూడు పంటలు పండించేట్టు రైతులను ప్రోత్సహిస్తారు.

ఈ పథకంలో భాగంగా, రైతులకు ఇతోధికంగా ఎరువులు, మేలురకం విత్తనాలు, క్రిమి సంహారక పౌషధాలు, సస్యరక్షక పరికరాలు సకాలంలో అందజేస్తారు.

సేద్యపు బావులను కొత్తగా త్రవ్వించడం, ఇదివరకే ఉన్న బావులను మరింత లోతుగా త్రవ్వించడం, వెడల్పు పెంచడం ఈ బావులకుఅమర్చేపంపు సెట్లఇంజన్లకు విద్యుచ్ఛక్తి సరఫరాచేయడం ద్వారా నీటి పారుదల సౌకర్యాలు ఇతోధికంగా కల్పించడానికి కృషి చేస్తారు.

వ్యవసాయ పనులకు భూమి తనఖా బ్యాంకుద్వారా పెట్టుబడిపెట్టే ప్రత్యేక పథకాన్ని పాడ్‌నగర్, జడ్చర్ల, పన పత్తి, ఆమనగల్లు, కల్వకుర్తి పంచాయతిసమితులలో ప్రవేశపెట్టారు. కొత్త సేద్యపు బావుల త్రవ్వకానికి ఆయిల్ ఇంజన్ల ఖరీదునకు ప్రతి పంచాయతీ సమితి ప్రాంతానికి ఈ పథకం క్రింద పది లక్షల రూపాయలు కేటాయిస్తారు.

దీనిలో పాటు మహాబూబ్‌నగర్, నాగర్ కర్నూలు, గద్వాల సమితి ప్రాంతాలలోని గ్రామాలలో కొత్తగా సేద్యపు బావుల త్రవ్వకానికి 450 ఆయిల్ ఇంజన్ల ఖరీదునకు 150 విద్యుచ్ఛక్తి ఇంజన్ల ఖరీదునకు జిల్లా అభివృద్ధి బోర్డు 66 లక్షల రూపాయలు కేటాయించినది.

చిన్న తరహా నీటి వనరులు జలాధారాలు, మరమ్మతు ద్వారా 12 వేల ఎకరాల భూమి అదనంగా సాగులోకి తీసుకొని వస్తారు. గద్వాల, ఆత్మకూరు తాలూకాలలో ఎత్తిపోత నీటి పారుదల పద్ధతి ప్రవేశపెట్టడం ద్వారా మరో 4450 ఎకరాలు సాగులోకి తీసుకొని వస్తారు.

ఈసారి ఖరీఫ్ పంటకాలంలో 17989 ఎకరాల భూమిని అదనంగా సాగులోకి తీసుకొని వస్తారు, 7174 టన్నుల ఆహార ధాన్యాలు అదనంగా పండిస్తారు.

వరిధాన్యం, జొన్నలు, సజ్జలు, పేరు శెనగ విషయంలో దేశవాళీ విత్తనాల స్థానంలో అధికరాబడిఇచ్చే కొత్త రకం మిశ్రమవిత్తనాలను ప్రవేశపెట్టదలచారు. మిశ్రమజొన్న ప్రదర్శన క్షేత్రాలు విరివిగా స్థాపించి నిర్వహిస్తున్నారు,

మిశ్రమజొన్న విత్తనాల ఉత్పత్తి క్షేత్రంలో వాడకానికై ఉత్పత్తిచేసే విత్తనాల విషయంలో పాడ్‌నగర్ పంచాయతీసమితి గణనీయమైన అభివృద్ధి సాధించినది.

సమితి అధ్యక్షుడు శ్రీ అమరనాథరెడ్డి ఎకరానికి 11 క్వింటాళ్ళకు పైగా విత్తనాలను ఉత్పత్తిచేసి ఈ విషయంలో కొత్త రికార్డు స్థాపించారు, కడ్తల్ పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ బి. శ్రీనివాసరెడ్డికి ఈ విషయంలో రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానము ఒక స్వర్ణ పతకం, ఒక ఆయిల్ ఇంజన్ బహుమతిగా లభించినవి.

ప్యాకేజి పథకం అమలువల్ల ఉత్పత్తి చాలావరకు పెరిగినది. జలాధారాల క్రింద ఉన్న భూములలో 25 శాతం కేవలం వర్షపాతంమీద ఆధారపడి సాగుచేసే భూములలో 7శాతం ఉత్పత్తి పెరిగినది.

ఎరువుల వాడకంలో సరియైన పద్ధతులను గురించి విస్తృతంగా ప్రచారం చేసిన ఫలితంగా రైతులుపచ్చి ఎరువును విరివిగా వాడుతున్నారు. అవసరమైన విత్తనాలు సమకూర్చుకొనడంలో పంచాయతీ సమితి అధికారులు రైతులకు తోడ్పడు తున్నారు.

పచ్చి ఎరువుల ఉత్పత్తి పద్ధతులను వివరించడానికై ఆమన గల్లు సమితి ప్రాంతంలో ప్రదర్శన క్షేత్రాలు వెలకొల్పారని సమితిఅధ్యక్షుడు శ్రీ వెంకట రెడ్డి చెప్పారు. విత్తనాల కొరతవల్ల ఈ కార్యక్రమం కుంటుపడు తున్నదని ఆయన చెప్పారు.

ఈ జిల్లా ప్రజలు భవిష్యత్తుపై పెట్టుకొన్న ఆశలు ఆశయాలకు జీవన పరిస్థితులను మెరుగుపర్చుకొనడానికి చేస్తున్న కృషికి-జిల్లా అభివృద్ధిబోర్డు రూపొందించిన పథకం ప్రతిబింబంగా ఉన్నది.

మహోన్నత చైతన్యమూర్తి ప్రజాస్వామ్యవాది నెహ్రూ

నగర గోష్ఠిలో ప్రముఖుల జోహార్లు

హైదరాబాద్ మే 29

జవహర్ లాల్ నెహ్రూను గురించినిన్న సాయంకాలం ఇక్కడి ఆంధ్ర మహిళా సభభవనంలో మొన్నఏర్పాటైన గోష్ఠికి అధ్యక్షత వహిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ప్రజారోగ్యశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు. స్వర్గీయ పండిత జవహార్ లాల్ నెహ్రూను గురించి తలుచుకున్నప్పుడల్లా, ఎవరికైనా ఒక గొప్ప చైతన్య మూర్తిగా, సందర్భోచితంగా వ్యవహరించగల ధీశాలిగా మనస్సుకు రూపుకట్టేట్లుగా ఆయనను చిత్రించడమే, అమహనీయునికి మనం కనీసధర్మంగా అర్పించగల నివాళి కాగలదన్నారు. ఒకనొక శాశ్వతత్వాన్ని శ్రీ నెహ్రూ సర్వదా ప్రవరిస్తూఉండేవారుం ఆయనను బోధపరచుకోవాలన్నా, ఆయనను గురించి వివరగా తత్వపరిశీలన జరుపాలన్నా, ఎంతో నిశితమైన విషయ పరిజ్ఞానం అవసరం అన్నారు శ్రీ నరసింహారావు.

నెహ్రూ చతుర్థ వర్ధంతిని పురస్కరించుకుని, కేంద్రప్రభుత్వ రేడియోసమాచారశాఖ తాలూకు క్షేత్రప్రచారశాఖ ప్రాంతీయాధికారి ఈ గోష్ఠిని ఏర్పాటు చేశారు.

మంత్రి శ్రీనరసింహారావుతమప్రసంగంలో, మిగతా ఏవిధానం కంటెను కూడా శ్రీ నెహ్రూ ప్రదర్శించిన ఆలీన విధానమే భారతదేశానికి జాగామేలుదేకూర్చిపెట్టింది, అనికూడా అన్నారు. పండిత నెహ్రూవలె ప్రపంచంలోవిభిన్న దేశాలు ప్రజలమనస్సులలో చెరగని ముద్రవేసిన మరో వ్యక్తిని చూపడం దుర్లభమే కాగలదన్నారు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో రాజకీయ విజ్ఞానశాస్త్ర విభాగానికి చెందిన డాక్టర్ యన్. జి. రాజర్కర్ ప్రసంగిస్తూ దేశస్వాతంత్ర్య సముపార్జనానంతర కాలంలో శ్రీ నెహ్రూ వహించినపాత్ర ఎలాటిదిఅనె ఆలోచించేప్పుడు రెండు అంశాలను దృష్టిలో ఉంచుకోవాలని అన్నారు. ఒకటి:ఒకింతఖిన్నవై భరులనుప్రదర్శిస్తూ పూర్తిగా అభిలషించేమార్గాన పయనించడానికి అనువుకాని ఒకకొక సంస్థకు ఆయన నాయకత్వం వహిస్తూ ఉండేవారు. రెండు; ప్రజాస్వామిక వ్యవస్థకు అనుగుణంగానే పనిజరుపుకొనాలని అభిలషిస్తూ ఉండేవారు,అంతిమ ధ్యేయాన్ని చేరుకొనడానికి ఒకింత నిదానంగానే ముందుకు సాగవలసి వస్తుందన్న విషయం ఆయన గ్రహించారన్న మాట అన్నారు.

డా. రాజర్కర్ తమప్రసంగంలో నెహ్రూగొప్ప రాజకీయవేత్త కావడం వల్ల మాత్రమేకాక ఆయన రాజకీయ వాదులకంటె విభిన్నమైన వ్యక్తికావడం వల్ల, వారికంటె విలక్షణమైన గుణాలు ఉండడంవల్ల కూడా ఆయనప్రజలస్మృతి పథంలో శాశ్వతంగ నిలిచిపోయారనీ, ప్రకృతిపట్ల, పిల్లలపట్ల ప్రేమాభిమానాలుకల అమృతహృదయుడుగా, స్వాతంత్ర్య సమర యోధుడుగా, తత్వవేత్తగా ప్రజలంతా నెహ్రూను జ్ఞాపకం పెట్టుకొంటారనీ, నెహ్రూ వంటి వ్యక్తి అంతటి విలక్షణమైన వివిధ ఉత్తమ లక్షణాలుకలవ్యక్తిమరొకరున్నించడం అరుదని అన్నారు.

పార్లమెంటు సభ్యులు డా. జి. ఎస్ మేల్కోటేతమ ప్రసంగంలో నెహ్రూ ప్రజలలో స్వయం శిక్షణ అలవరచారనీ. అటువంటి శిక్షణ ఈనాడు ప్రజలలో లోపిస్తున్నదనీ ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి, ప్రజాస్వామ్య పురోభివృద్ధి సకాలంలో జరగాలని నెహ్రూఅభిలషించారనీ అన్నారు

సికిందరాబాద్‌లోని సాయం కళాశాల ప్రధాన అధ్యాపకులు శ్రీ పి.ఎల్ ఎన్. శర్మకూడా ఈగోష్ఠి సమావేశంలో ప్రసంగించారు. భారత ప్రభుత్వ క్షేత్రప్రచారశాఖ డైరక్టర్ కార్యాలయం తాలూకు ప్రాంతీయ అధికారి శ్రీ కల పటముపు రామ్‌గోపాల్ వందన సమర్పణ చేస్తూ నెహ్రూ వర్ధంతి పందర్భంగా రాష్ట్రంలో క్షేత్ర ప్రచారవిభాగాల ద్వారా నిర్వహించిన వివిధ కార్యక్రమ విశేషాలను గురించి సభ్యులకు వివరించారు.

మలేరియా నిర్మూలన కార్యక్రమం భవిష్యత్తు

అమెరికాతో చర్చలకు అధికారుల ప్రయాణం

న్యూఢిల్లీ, మే 29 (యు.ఎన్.ఐ)

మలేరియా నిర్మూలన కార్యక్రమాన్ని గురించి అమెరికన్ అధికారులతో సంప్రదించడానికి ఇద్దరు సభ్యులకల అధికారుల బృందం జూన్ 3వ తేదీ నాడు అమెరికా వెడుతున్నది.

అమెరికా సహాయంతో అమలు పరుస్తున్న ఈకార్యక్రమాన్ని భవిష్యత్తులో ఏవిధంగా అమలు పరచాలనే విషయంలో ఈ సంప్రదింపులు సాగుతాయి.

కేంద్ర ఆరోగ్యశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఆర్. ఎమ్. మధోక్ మలేరియా నిర్మూలన కార్యక్రమం డైరెక్టర్ డాక్టర్ ఎస్. ఎల్. దిర్ ఈ బృందం సభ్యులు.

వీరు జెనీవాకూడా వెళ్ళి అక్కడ ప్రపంచ ఆరోగ్య సంస్థ అధికారులతో కూడా ఈ విషయంపై చర్చలు జరుపుతారు.

సంగారెడ్డి ఆస్పత్రిలో రెండుతలలశిశువుజననం

సంగారెడ్డి, మే 29

ఈనెల 26వ తేదీన సంగారెడ్డి ప్రభుత్వ చికిత్సాలయములో రెండు తలలు కల మగశిశువు జన్మించి మరణించింది. ఈ వింతను చూడటానికి జనం తండోప తండాలుగా వచ్చారు.

కాకినాడ, నాగపట్నం రేవులకు రష్యన్ నౌకల రాకపోకలు

న్యూఢిల్లీ, మే 29 (యు ఎన్ ఐ)

రష్యా గత సంవత్సరం ఏర్పాటు చేసిన నౌకాయాన సంస్థ "ఫెస్కో" నౌకలు ఇకముందు మద్రాసు రేవు నుండేకాక కాకినాడ, నాగపట్టణం రేవులను కూడా సరుకుల ఎగుమతి, దిగుమతులు సాగిస్తాయి.

ఈ సంస్థ నౌకలు జపాన్, హాంగ్ కాంగ్, సింగపూర్ లలోని రేవులతో పాటు పసిఫిక్ సముద్ర ప్రాంతంలోని మరి మూడు రేవులకు కూడా రాకపోకలు సాగిస్తాయి.

ఈ సంస్థ మరో నాలుగు డీసెల్ నౌకలను సంపాదించినది.

లోపాంటి బయోటిక్ ఔషధాలతో మొక్కల తెగుళ్ళ నిర్మూలన

అమెరికన్ శాస్త్రజ్ఞుల పెల్లడి

మద్రాసు, మే 29

మానవులకు రకరకాల వ్యాధులు కుదర్చటానికి అమోఘంగా పనిచేసున్న యాంటి బయోటిక్ ఔషధాలు మొక్కలకు వచ్చే తీవ్రమైన తెగుళ్ళను నిర్మూలించటానికికూడా పనిచేస్తాయని తేలింది

ఫ్లోరిడా సిట్రస్ మైవిన్ క్లారాంపినికాల్ వంటియాంటి బయోటిక్ ఔషధాలను కొన్నివేల రకాల మొక్కలకు వాడిచూచిన మీదట అమెరికా వ్యవసాయశాఖ పరిశోధన విభాగం శాలూకు శాస్త్రజ్ఞులు ఈనిర్ణయానికి వచ్చారు.

రామముసగ, ఉల్లిరుంప, బార్లీ, ఉల్లివంటి అనేక కూరగాయల మొక్కలకు వచ్చే ఏస్టర్ యెల్లోసి అనే తెగులికి ఈఔషధాలు చాలాబాగా పనిచేశాయని వీరుతెలిపారు. ఈతెగులు సోకినప్పుడు మొక్కలు పెంపుతగ్గిపోయింది. పోలు పలించవు చివరికి మొక్కనస్తుంది

మితవాద కమ్యూనిస్టులపై నంబూద్రిపాద్ ఆరోపణ

త్రివేండ్రమ్ మే. 29 (యు. ఎన్. ఐ)

కేరళలో మార్క్సిస్టులను వేరుచేసి వారికి స్థానం లేకుండా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి మితవాద కమ్యూనిస్టులు, శ్రీ టి. వి. థామస్ కలసికుట్ర చేసారని తనవద్దగట్టి ఆధారాలు ఉన్నాయని కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఎం. ఎస్ నంబూద్రిపాద్ అన్నారు

పొవాచ్చిత్రిచూర్ లలో శ్రీ థామస్ మార్క్సిస్ట్ వ్యతిరేకోద్యమాలు అకుట్రలో అంతర్భాగంగా నే వచ్చినవని శ్రీ నంబూద్రిపాద్. శ్రీ ఎ. కె. గోపాలన్ ఒక సంయుక్త ప్రకటనలో ఆరోపించారు

మితవాద కమ్యూనిస్టులు ఒక వేరు పార్టీలో ఐకమత్య సాధనకు కృషిచేస్తున్నట్టు నటిస్తూనే వెరొకవంకఇట్టి పనులు సాగిస్తున్నారని, ప్రజలకు యదార్థం తెలియ చేయడానికే కాముప్రకటన చేయవలని వచ్చినదని వారువివరించారు

మార్క్సిస్టులు, ఐక్యసంఘటనలోని ఇతరపార్టీలతో సంప్రతించి కలసాగే కేంద్రప్రభుత్వ వ్యతిరేకోద్యమం ప్రారంభించలేదని నంబూద్రిపాద్ అన్నారు.

మితవాద కమ్యూనిస్టులు యీఉద్యమాన్ని విఫలం చేయాలని కూడా యత్నిస్తున్నారని నంబూద్రిపాద్ అన్నారు.

మార్క్సిస్టులను వేరు చేయాలనే కాంగ్రెస్‌కు మితవాద కమ్యూనిస్టు పరోక్షంగా తోడ్పడుతున్నారనిమార్క్సిస్టులను అణగద్రొక్కడానికి కాంగ్రెస్ ప్రభుత్వాలువచ్చేకుట్రలకుమితవాదాలు సహకారం ఉన్నదని కూడా నంబూద్రిపాద్ ఆరోపించారు.

తాను కుట్రలో పాల్గొనలేదని శ్రీ థామస్ తనను నమ్మించగలిగితే యీ ఆరోపణలు ఉపసంహరించుకోగలనని నంబూద్రిపాద్ ఒక విలేకరి ప్రశ్నకు సమాధానంగా అన్నారు.

ఒంటినొప్పా?

మటుమాయమగుటకు

ఒకే ఒక

సారిడన్ 'రోష్' చాలును...

తలనొప్పి, పంటినొప్పి మరియు జలుబునొప్పికి కూడ సారిడన్ ఉత్తమమైనది. సారిడన్ నొప్పిని పోగొట్టుటయే గాక, పోయిన పనోత్సాహములను కూడ కలిగించును! పిల్లలకు 3 నుండి 3 నిళ్ళ వరకు మాత్రమే చాలును.

మీరు నవోత్సాహముతో వుంటారు!

'రోష్' తయారు

ఏజెంట్లు: వాల్టాస్ లిమిటెడ్

VT-1968

పాండ్స్

డ్రీమ్‌ఫ్లవర్ యువతికి

పేరు సూచించు పోటీ



ఈ సంవత్సరములో ఉద్రేకమైన పోటీలుకే! అలోచించి చూడండి: మీకు మాత్రము ఒక హెరల్డ్ లేక లేంబ్రెట్టా అహా మానంగా లభిస్తే—అహా, మరేం కావాలి! ఇవే కాక 150 ఇతర బహుమానములు కూడ వున్నాయి. ఈ పోటీలో పాల్గొనుట ఎంత ప్రయోజనకరమైనదో—సైగ. ఈ పోటీ ఎంతో సులభమైనది మరియు మర్యాదపూర్వకమైనది....డ్రీమ్‌ఫ్లవర్ పనికరకు ఒక పేరు సూచించండి — మీకు నచ్చిన, అమోఘ అతుకుల్యమైన ఒక మంచి పేరు ఏపేరు డ్రీమ్‌ఫ్లవర్ గర్వకు పనికరుతుందో— కక్షుపికలండి. మరుక మరుక పరిమళము అందము పమపాత్రలో మంచు పేరు—అదుగుడే ఎంతలోంది.... తర్వాత ఈ వాక్యము పూర్తిచెయ్యండి నేనుపాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ వాడుటకు కారణమేమనగా.... మీ కూపనును ఇప్పుడే పంపండి!

• మీకు ఎన్ని కూపను లైనా పంపవచ్చును. కాని ప్రతి కూపనులోనూ డ్రీమ్ ఫ్లవర్ టాల్క్‌యొక్క మీడియం లేక లార్జ్ సైజు డబ్బాయొక్క ఒక మూతను, లేక స్టాంపుతో సైజు డబ్బా (ఖరీదు రూ.) కొన్న బిల్లును పంపవలెను. లేకపోతే పరిగణించబడవు. బిల్లుకు మరియు పోటీకు సంబంధం లేదు.

• పోటీ నియమములు ప్రత్యేక పుటలో 'ఇ' మరియు 'ఎ' పేజీలలో చదివి తీర్పు ఇవ్వబడును. వారి నిర్ణయము తుది నిర్ణయము. పిసిమీద వ్రాతకు ప్రత్యుత్తరములు పంపబడవు. పోటీలో రెండు బహుమానములను గెలిచే వారి పేర్లు పత్రికలలో ప్రకటింపబడవు. ఇతర 150 బహుమానములను గెలిచే వారికి అధికారిక ఉత్తరము ద్వారా తెలుపబడుతుంది.

• ఈ పోటీ అయ్యే రోజులలో చెల్లే అన్నిపోస్టు కూపనులు అంగీకరింపబడును.

ముగింపు తేది: 30 జూలై 1968.

పాండ్స్
డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్

(ఎంతో మెత్తటి మేలు రకం టాల్క్)

పోటీ పత్రము
పెద్ద అక్షరములలో వ్రాయండి

పోండ్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్,
14, గడ్డో స్ట్రీట్, బొంబాయి-1

డ్రీమ్ ఫ్లవర్ యువతకు నేను సూచించే పేరు: .....

ఈ వాక్యమును పూర్తి చెయండి: నేను పాండ్స్ డ్రీమ్ ఫ్లవర్ టాల్క్‌ను వాడుతున్నాను, ఎందుకంటే .....

పూర్తి పేరు: .....

అడ్రెస్సు: .....

..... తేదీ: .....

తూనాం లాడుతుమొక్క పేరు మరియు ఎడ్రెస్సు: .....

మరువ కండి: ప్రతి కూపనులోనూ డ్రీమ్ ఫ్లవర్ టాల్క్‌యొక్క మీడియం లేక లార్జ్ సైజు డబ్బాయొక్క ఒక మూతను, లేక స్టాంపుతో సైజు డబ్బా కొన్న బిల్లును పంపవలెను.

పోండ్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ప్రచురించిన ఆంగ్లభాషలో యు.ఎస్.ఎ.లో స్టాంపింపబడినది

వసతి కావలెను

మలక్‌పేట, హైదరాబాద్ రేస్ కోర్సు ప్రదేశంలో ఆధునిక సౌకర్యాలతో వున్న విడిస్థలాలు, భాగాలు 1968 ఆగస్టు నుండి 8 మాసాల వరకు కావలెను సంప్రదించండి; కార్యదర్శి: హైదరాబాద్ రేస్ క్లబ్, సికిందరాబాద్; ఫోన్: 72802

హరిచరన్

మార్వాడి హిందీ విద్యాలయం
నిజామాబాద్

హైస్కూల్, ఇంగ్లీషుకు ట్రయిన్డ్ గ్రాడ్యుయేట్స్ మెట్రిక్‌లేటయిన్డ్ టీచర్లు, ఫిజికల్ ఇన్‌స్ట్రక్టర్ కావలెను: (పురుషులు లేదా స్త్రీలు) దరఖాస్తులు 10-6-68 లోపు పంపవలెను హిందీ భాషాజ్ఞానం అవసరం.

(AA)

భారత వైమానికదళంలో

రిక్రూట్‌మెంట్

భారత వైమానికదళంలో ఎయిర్‌మన్ రిక్రూట్‌మెంటు గలదు,

వయస్సు: జూలైలో చేరిన తేదీకి 16నుండి 20సంవత్సరాలలోపు వయస్సు వుండవలెను. (1948 నవంబరుకుపూర్వం జన్మించిన వారి దరఖాస్తులు ఎన్నికకు పరిశీలించరు)

విద్యాయోగ్యతలు: మెట్రిక్యులేషన్ లేదా సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులు కావలెను. (గ్రూప్ 1-IV వరకు-సాంకేతిక వృత్తులకు సైన్సు, గణితములు చదివియుండవలెను. (గ్రూప్ 5కు జూనియర్ మెట్రిక్యులేట్లు అర్హులు.

శరీరదార్ఢ్యత: ఎత్తు 152-40 సెంటీమీటర్లు అంతకుపైన, ఛాస్టుకొలత 76.20 సెంటీమీటర్లు వుండి గాలి పీల్చునపుడు 81 28 సెంటీమీటర్ల వరకు వుండవలెను. బరువు 47-67కిలో గ్రాములకుతక్కువ వుండకూడదు. వినిపించుట దృష్టి సాధారణ ఆరోగ్యం మామూలుస్థాయిలో వుండవలెను

ఎన్నిక: రిక్రూటింగ్ సెంటర్‌లో యిచ్చిన పరీక్షలలో ఉత్తీర్ణతనుబట్టి వుంటుంది.

కావలసిన సర్టిఫికెట్లు: ఒరిజినల్ విద్యాయోగ్యతల (మెట్రిక్/ఎస్ఎస్ఎల్‌సి/ ఎస్ఎస్‌సి/ సర్టిఫికెట్లు: గత ఆరు మాసములకాలములో గెజిటెడ్ ఆఫీసర్ హెడ్‌మాస్టర్; ప్రిన్సిపాల్ చే సంతకం చేసియిచ్చిన నడవడి సర్టిఫికెట్లు పంపవలెను.

రిక్రూటింగ్ కార్యక్రమం: దిగువ తెల్పిన ప్రకారం అభ్యర్థుల పరీక్షించి/ ఇంటర్‌వ్యూ చేయబడును.

(1) రహదారి బంగ్లా. రాజమండ్రి 1968 జూన్ 4వ తేదీ మధ్యాహ్నం 13-00 గంటలు

(2) ఏర్ ఫోర్స్ రిక్రూటింగ్ ఆఫీసు సికిందరాబాద్: 1968 జూన్ 19వ తేదీ ఉదయం; 8-00 గంటలు.

అభ్యర్థులు పరీక్షా కేంద్రంలో పరీక్షలు, ఇంటర్‌వ్యూ వైద్య పరీక్ష పూర్తయి తుదిగా పంపేవరకు 3,4 రోజులు వుండవలెను. అభ్యర్థులు తమ భోజన వసతులు స్వయంగా చూచుకోవలెను. మొదటిరోజు అనుమతించిన అభ్యర్థులు మాత్రమే తరువాత రోజుల్లో పరీక్షించబడును.

(జె. పి. సింగ్)
ఏర్ ఫోర్స్ రిక్రూటింగ్ ఆఫీసర్,
సికిందరాబాద్,

తారాపూర్ అణుశక్తి సంస పని ప్రారంభం వచ్చేయేటికి వాయిదా

బొంబాయి, మే 29 (యు.ఎన్.ఐ)

ఈ సంవత్సరం అక్టోబర్‌లో పని ప్రారంభించ వలసియున్న తారాపూర్ అణుశక్తికేంద్రం 1969 మార్చిలోగాని ఏప్రిల్‌గాని పని ప్రారంభిస్తుంది.

యంత్రపరికరాలలో కొన్ని స్వల్పమైన దోషాలున్నట్లు వెల్లడి కావడం వల్ల ఈ ఆలస్యం జరుగుతున్నది.

యంత్ర పరికరాలను సంపూర్ణంగా పరీక్షించి, వాటిలో పాల నివారణకు కార్యక్రమం రూపొందించి అమలు కూడా ప్రారంభించినట్లు అణుశక్తిశాఖ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నది.

స్వాతంత్ర్య యోధులకు విప్లవ వీరుల జోహార్లు

అలహాబాద్, మే 29 (పి. టి. ఐ)

1857 స్వాతంత్ర్య సంగ్రామం జరిగిన 1947లో స్వాతంత్ర్యం లభించే వరకూ నిస్వార్థులైన స్వాతంత్ర్య యోధుల సేవలను, త్యాగాలను ఇక్కడికి 60మైళ్ళ దూరంలోనున్న మీర్జాపూర్‌లో జరిగిన ఒక సభలో ప్రముఖ విప్లవనాయకులు నేడు స్మరించారు.

వార్షిక మహాసభ జరుపుకొంటున్న ఈ విప్లవవీరులు కుంవర్ సింగ్ (బీహార్) రామ్‌ప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లాఖాన్ భగవతీచంద్ర వోహ్రా ప్రభృతుల చిత్రపటాలను ఆవిష్కరించబడినవి.

లాహోర్ కుట్రకేసులో ప్రధానమైన ముద్దాయిగా చేయబడిన జతీంద్ర నాథ్‌దాస్ పాలరాతి విగ్రహాన్నికూడా ఆవిష్కరించారు.

పశ్చిమ బెంగాల్ మహారాష్ట్ర, పంజాబ్, ఉత్తరప్రదేశ్ లనుండి సుమారు 50మంది ప్రముఖ విప్లవనాయకులు ఈ సభలో పాల్గొన్నారు. లజపతిరాయ్ స్మారక గ్రంథాలయం ఉద్యానవనంలో జరిగిన ఈ సభకు పొరుగు అధిక సంఖ్యలో హాజరైనారు.

పద్మశ్రీ భదత్ సింగ్, ఖుదీరామ్‌బోసే, చంద్రశేఖర్ ఆజాద్‌ల విగ్రహాలు ఈ గ్రంథాలయం ఉద్యానవనంలోనుమారు మూడు సంవత్సరాల క్రితమే ప్రతిష్ఠించారు.

'గరుడ' ఎయిర్‌లైన్స్ విమానాల యూరప్ ప్రయాణాలు రద్దు

బొంబాయి, మే 29 (పి.టి.ఐ)

'గరుడ' ఎయిర్‌లైన్స్ యూరప్‌కు తమ విమానాల ప్రయాణాలను రద్దు చేసినట్లు తెలుస్తున్నది ఈ సంస్థ ఇక ఖార్తూం, హాంకాంగ్ మధ్యనే పర్యటన నడుపుతుంది.

దక్షిణ మధ్య రైల్వే

ప్రకటన

ఈ రైల్వే యొక్క విజయవాడ-హుబ్లీ డివిజన్లలోని స్టేషన్లద్వారా సామాలు చేసిన టికెట్లధరలు యీయులు, ఆంతవరకు తిరుచిరపల్లి, దక్షిణ రైల్వే, చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ (రిఫండ్స్) వారిచే నిర్వహిస్తున్న ట్టివి. 1-6-1968 నుండి అటు తర్వాతా చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ (రిఫండ్స్), దక్షిణ మధ్య రైల్వే, మ్యూ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, సికిందరాబాద్-25. వారిచే నిర్వహించబడును. పార్సిల్ ట్రాఫిక్ అండ్ లగేజి ప్రయింట్ రిఫండ్ క్లెయిములు తిరుచిరపల్లి ఆఫీసులోనే కొనసాగించబడును.

పైన తెల్పిన ప్రకారం ప్రజలు వారి క్లెయిములు పరిష్కారం చేసుకోవచ్చును.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్
సికిందరాబాద్

మలక్‌పేటలోని కొత్త రేస్‌కోర్స్ దృశ్యం. సికిందరాబాద్‌నుండి రేస్‌కోర్స్ త్వరలో మలక్‌పేటకు మార్చనున్నారు ఈ యేడాదిరేసులు కొత్త రేసుకోర్స్‌లో జరుగుతాయి.

స్వగ్రామానికి డిగాల్ పయనం

(1వ పేజీ తరువాయి)

చారు. అయితే వారు తిరిగి పనిలో ప్రవేశించడంలేదు. ఇతర పరిశ్రమలలోని కార్మికుల కోర్కెలను సమర్థించడానికై వారు సమ్మె కొనసాగిస్తూనే ఉన్నారు.

విద్యార్థుల ఆందోళన ప్రారంభించిన విప్లవవాద విద్యార్థి పక్షం నాయకుడు కోన్ బండి నిన్న అర్ధరాత్రి తరువాత విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెట్టుబడిదారీ సమాజంలో ఉన్నంతకాలం హింసాకాండ జరుగుతూనే ఉంటుందని, ఏ పరిస్థితులలోనూ పోలీసులు వీధులలో తిరగడానికి అస్కారం ఇవ్వరాదని అన్నారు.

కోన్ బండి జర్మన్-యూరు శాంతి శీకుల సంతానం. ఆయన ఫ్రాన్సులోనే జన్మించారు. ఆయన ఉపన్యాసాలు ఇవ్వడానికై హాలెడుకు పశ్చిమజర్మనీకి వెళ్ళారు. ఆయన పశ్చిమ జర్మనీ పాస్‌పోర్టుపై పర్యటన జరుపుతూండడం వల్ల ప్రభుత్వం ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆయన ఫ్రాన్సులో అడుగుపెట్టరాదని నిషేధించింది. దాని ఫలితంగా పారిస్‌లో విద్యార్థులు రెండు విధ్వంస కాండలు జరిపారు.

కోన్ బండి తనవర్సిటీ వెంట్రుకలకు నల్లని రంగు పేసుకుని ఫ్రాన్సు జర్మనీ అడవులగుండా సరిహద్దు దాటానని చెప్పారు. అంతకంటే వివరాలు ఆయన చెప్పడం లేదు.

ఆయన రాకగురించి తమకు తెలుసునని, ఆయనను దేశం నుండి బహిష్కరించడానికి ప్రయత్నించ లేదని దేశీయాంగశాఖ ప్రకటించినది.

జూన్ 16వ తేదీన రెఫరెండం తీసుకొనునున్న యూనివర్సిటీ సంఘ సంస్కరణల బిల్లు ముసాయిదాను ప్రభుత్వం ప్రకటించినది.

నిర్వాహక సమితులలో పౌరులకు ప్రాతినిధ్యం కల్పించడం ఈ బిల్లు లక్ష్యం రెఫరెండంలో దీనికి ఆమోదం లభిస్తే జాతియవిద్య, పరిశ్రమలు, వ్యవసాయం ప్రభుత్వోద్యోగాలలో సంస్కరణలు ప్రవేశపెడుతారు. ఈ బిల్లు తిరస్కరింపబడితే రాజీనామా చేస్తానని డిగాల్ ప్రకటించారు.

రెఫరెండం ఉద్దేశ్యం డిగాల్‌కు అనుకూలంగా పైబిసైట్ జరపడమేనని అందువల్ల దానిలో వ్యతిరేకంగా వోటు చేయాలని అతివాద ప్రతిపక్ష పార్టీలు, కమ్యూనిస్టులుకూడా ఇదివరకే విజ్ఞప్తి చేశాయి.

కౌల్దార్ల జీవనస్థితి గతులపై జెనీవా కార్మిక సదస్సు చర్చ

న్యూఢిల్లీ, మే 29 (యుఎన్ఐ)

కౌల్దార్లు, పాలుకు వ్యవసాయం చేసే వారి జీవనస్థితిగతులపై జూన్ 5నుండి జెనీవాలో జరుగనున్న అంతర్జాతీయ కార్మిక మహాసభ చర్చిస్తుంది.

28రోజులపాటు జరిగే ఈ మహాసభ వ్యవసాయ కార్మిక జనస్పెక్టరు అవశ్యకత గురించి, ఆరోగ్యబీమా గురించి కూడ చర్చిస్తారు. డైరెక్టర్ జనరల్ సమర్పించే నివేదిక కూడా చర్చకు వస్తుంది. ఈ మహాసభలో పాల్గొంటున్న భారత ప్రతినిధివర్గ లో ప్రభుత్వ ప్రతినిధులు, పరిశ్రమల ప్రతినిధులు, కార్మికుల ప్రతినిధులు కూడా ఉన్నారు. కేంద్ర కార్మికమంత్రి శ్రీ జైసుఖ్‌లాల్ హాథీ సాయకత్వం వహిస్తున్నారు.

ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీఅబిద్ అలీ కార్మిక సాయకుల బృందానికి, పార్లమెంటు సభ్యుడు శ్రీ జాంబాయి నాయక్ యజమానుల బృందానికి సాయకత్వం వహిస్తారు.

కాకినాడ రేవులో కార్మికుల సత్యాగ్రహం

కాకినాడ, మే 29 (పి.టి.ఐ)

కాకినాడ రేవులో ఓడలలోనికి సరకు లెత్తనీయకుండా కార్మికులు సత్యాగ్రహంచేస్తుడడం వల్ల నిన్నటినుండి పని లాలానరకు నిలిచి పోయినది.

హిందుస్థాన్ ఉక్కు కర్మాగారం దుక్కఇనుము ఎగుమతులయిన కలకత్తాలోని పోర్ట్ షిప్పింగ్ కంపెనీ కార్మికులకు ఇచ్చిన కంట్రాక్టు పనిలో వారికి చెల్పుకుడానే తక్కువ రేట్లపై కొత్త కూలీలను నియమించడంవల్ల నిరవధికగా ఈ చర్య ప్రారంభించారు.

ఈ విధంగా కొత్త కూలీలను నియమించడం చట్టవిరుద్ధమని కార్మికుల ప్రతినిధి చెప్పారు.

పరిస్థితి ప్రశాంతంగనే ఉన్నది,

వాగ్దానాలకు పరోక్షంగా కార్యాచరణ

మైసూరు కొత్త ముఖ్యమంత్రి

బెంగుళూరు, మే 29

మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ తన తొలిప్రకటనలో ప్రసంగిస్తూ ఊరకే వాగ్దానాలు చేయడం కాకుండా చెప్పినదానికంటే ఎక్కువగా చేసిచూపించడం తన విధానంగా ఉండగలదని ప్రకటించారు.

పరిపాలనా యంత్రాంగం ప్రజాసేవకు అనుగుణ్యంగా ఉండేట్లు చేయడానికి తాను ముఖ్యంగా కృషిచేయగలనని ఆయన అన్నారు.

రాష్ట్ర సమస్యల్ని పరిష్కరించడంలో తనకు నియాల నిష్పక్షపాతిగా ఆయన రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు

నాగావిద్రోహులు రక్షణ దళాలమధ్య 2గంటల సేపు కాల్పులు

ఇంఫాల్, మే 29

నాగావిద్రోహులకు ప్రభుత్వ బలగాలకు మధ్యఉన్న ఉఖ్రుల్ సబ్ డివిజన్‌లోని అడవులలో రెండుగంటలసేపు తీవ్రంగా కాల్పులు జరిగాయి.

నాగావిద్రోహులకడు చనిపోయారు, విద్రోహులు మరణపాకులు తదితర ఆటోమెటిక్ ఆయుధాలు ఉపయోగించారు.

సైద్ధాంతిక విచ్ఛిత్తికి శత్రువుల ప్రయత్నాలు

మాస్కో రచయితల సమావేశం

హెచ్చరిక

మాస్కో, మే 29

రచయితల స్వజనాత్మక రచనలకు సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ ఏప్రిల్ ప్లీనరీ సమావేశ నిర్ణయాల ప్రాముఖ్యం గురించి మాస్కో రచయితల సంఘం పార్టీ సమావేశంలో ఇటీవల ఉద్ఘాటింపబడింది.

సమావేశంలో వాదిమ్ కొజెవ్నికోవ్ మాట్లాడుతూ సోవియట్ సాహిత్యం యొక్క విద్యా విలువలను గురించి చెప్పారు. అందువల్లనే బూర్జువా ప్రచారకులు ప్రజలపై సమసాహిత్యంకలుగచేస్తున్నప్రభావాన్ని కించ పర్చడానికి కాము చేయగలిగినదంతా చేస్తున్నారు. సైద్ధాంతిక విచ్ఛిత్తికి సోషలిజం శత్రువులు ప్రయత్నిస్తున్నారు. ఈ యుగంలో తమపై నవున్న గురుతర బాధ్యతల గురించి సోవియట్ మేధావులకు బాగా తెలుసు.

దురదృష్టవశాత్తూ సోవియట్ రచయితలకు నిస్గురేటయిన కొందరు రచయితలు వస్తుంటారు. చపుకారు పేరు సంపాదించడంకోసం వారు బూర్జువా ప్రచారానికి లోనై పోతుంటారు మన సిద్ధాంతానికి విరుద్ధమయిన రచనల ప్రచురణ జరుగకూడదని పత్రికల్లో ప్రజలు తీవ్రంగా వ్రాస్తున్నారు, అని కొజెవ్నికోవ్ అన్నారు.

ఏకగ్రీవంగా ఆమోదింపబడిన ఒక తీర్మానంలో రచయితలు తాము లెనిన్ సిద్ధాంతానికి కట్టుబడి వుంటామనీ కమ్యూనిజం కోసం పోరాడే వారిలో అగ్రగాములుగా వుంటామనీ ప్రకటించారు.

ఉత్తర వియత్నామ్ రక్షణ సన్నాహాలలో విద్యార్థుల పాత్ర

హాంగ్ కాంగ్, మే 29 (యు ఎన్. ఐ)

అమెరికా కాలువ్యతిరేకంగా యుద్ధంలో ఉత్తర వియత్నామ్ రక్షణ సన్నాహాలలో అనంఖ్యాకులైన స్కూలు పిల్లలు ప్రధానపాత్రవహిస్తున్నారు. తరుచుగా వారి తిరగటలు సైతం భూగర్భ మందిరాలలో జరుగుతుంటాయి.

వారి తండ్రులు, అన్నలు అమెరికన్లతో పోరాడుతుంటే వేలాదిగా స్కూలు పిల్లలు తమ అధ్యాపకుల వెంట గ్రామీణప్రాంతాలకు వెళ్ళారు. యోధులైన తమ వారి సామానులు, శిరస్త్రాణాలు, ప్రథమచికిత్స సంచులు ఈ బాలలు మోసుకు పోతుంటారు.

ప్రాణాలను కాపాడుకోవడమనేది అమెరికన్ సామ్రాజ్య వాదులతో పోరాడటంలో భాగమని ఆ బాలలు గుర్తించారు.

అందుకోసమై వారు 10కిలోమీటర్ల పొడవున కందకాలు త్రవ్వారు. బాంబుదాడుల సమయంలో తలదాచుకోవడానికై 30వేల భూగర్భ రక్షణ మందిరాలను, భూగర్భంలోనే 650 తరగతి గదులను వారు నిర్మించారు.

తమ సైనికుల శతఘ్నులను శత్రువుగుర్తించడానికి వీలులేకుండా చెట్లు, ఆకులతోకప్పి మరుగుపరచడం తేనీరుతాగి అందించడం, నిర్మాణాలకుకావలసిన సామాగ్రులు మోసుకు పోవడం వంటి పనులను నిర్వహించడం ద్వారా వారు సామ్రాజ్యవాద ప్రతిఘటనలో పాల్గొంటున్నారు.

బాలలు ముందుగానే భూగర్భ స్థావరాలను పర్యవేక్షించడంవల్ల అమెరికా నిర్విరామంగా దాడులు జరుపుతున్నా వారు తమ ప్రాణాలు కాపాడుకోగలుగుతున్నారు.

అధ్యాపకుడు హోచిమిన్ తమకు చేసిన ఉపదేశాలను స్కూలు పిల్లలు కంఠస్థంచేసితూచ తప్పకుండా పాటిస్తున్నారు. ఆయన పిల్లలకు చెప్పిన మాటలవి:-

"మాతృభూమిని, దేశ ప్రజలను ప్రేమించండి. విద్యాభ్యాసంలో, కాయకష్టంలో శ్రద్ధాసక్తులు చూపాలి. పరస్పరమైత్రి నెలకొల్పుకోవాలి. క్రమశిక్షణ శుచి శుభ్రతలు పాటించాలి. వినయంగా మెలగాలి."

గతకొన్ని సంవత్సరాలలో హోనోయ్ నగరానికి చెందిన బాల బాలికలు వేలాదిగా పరస్పరసహాయ బృందాలను ఏర్పాటు చేసుకొని స్కూలు పుస్తకాలు తదితర వస్తువులుఖరీదుకొరకు ఇచ్చిపుచ్చుకొంటూ తప్పిపోయిన పొలాలను పరస్పరం వేర్చుకుంటూ దేశానికి ప్రస్తుత క్లిష్ట పరిస్థితులలో తమవంతు ధర్మం చేరవేర్చుతున్నారని ఉత్తర వియత్నామ్ వార్తాసంస్థ వర్ణించినది.

ఢిల్లీలోకి ఆహార ధాన్యాల రవాణాపై ఆంక్షల విధింపు

వివిధ స్టేషన్లలో వేగన్ల నిలిపివేత

న్యూఢిల్లీ, మే 29 (యు ఎన్ ఐ)

ఢిల్లీలోకి ఆహార ధాన్యాలు రవాణా చేయడంపై ఆహార కార్పొరేషన్ విధించిన ఆంక్షల ఫలితంగా నేడు ఢిల్లీ ప్రాంతంలో అనేక స్టేషన్లలో వేగన్లు నుండి ధాన్యాలు దింపే కార్యక్రమం నిలిచిపోయిందని వార్తర్న్ రెల్వే అధికారులు ప్రకటించారు.

ఒక మే మాసంలోనే హర్యానా, పంజాబ్ రాష్ట్రాలనుండి సుమారు 3 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు రవాణా చేయవలసి ఉండగా 1.5 లక్షల టన్నులు మాత్రం రవాణా చేయడం జరిగిందని వారన్నారు.

స్టేషన్ల వద్ద కార్యాలయ ప్లాట్‌ఫారంలు ఖాళీ స్థలాలలో వేగన్లు అన్నీ ఉండిపోయాయని వారు చెప్పారు.

గోరక్షా సమితి చర్చనీయాంశాలపై భిన్నాభిప్రాయాలు

సాక్ష్యమివ్వ నిరాకరిస్తూ హిందూ మహాసభ అధ్యక్షుని వాకౌట్

న్యూఢిల్లీ, మే 29 (పిటిఐ)

అఖిలభారత హిందూ మహాసభ అధ్యక్షుడు శ్రీ నిత్యానంద కౌర్తీ ఒక ప్రకటన వెలువరుస్తూ గోరక్షా సమితి చర్చనీయాంశాలపై ప్రభుత్వ ప్రతినిధులు అవలంబిస్తున్న వైఖరికి నిరసనగా తాను సాక్ష్యమివ్వకుండా సమావేశం నుండి వాకౌట్ చేశానని తెలియజేశారు.

ఈ సంఘటనంటే ఇంకా భారీ యెత్తున గోవధను కొనసాగించడానికి కుట్ర జరుగుతున్నదని ప్రభుత్వం ద్విముఖ వైఖరి అవలంబిస్తున్నదని ఆయన అన్నారు. రాజ్యాంగం 48వ సూత్రాన్ని పాటించాలని, గోవధ సంపూర్ణ నిషేధానికి వీలుగా రాజ్యాంగ సవరణ చేయవలసిందిగా సమితి మాటి చవచ్చునని శ్రీ కౌర్తీ అన్నారు.

గోవధను అసలే నిషేధించవద్దని లేదా పాక్షికంగా నిషేధించాలనికూడా సమితి కోరవచ్చునని ప్రభుత్వ ప్రతినిధులు వాదిస్తున్నారు. సమితి అధ్యక్షుడు శ్రీ సర్కార్ ఈ సమస్యను పురస్కరించుకొని సమావేశాన్ని వాయిదా వేశారు.

సమావేశం మళ్ళీ జూన్ చివరి వారంలో జరుగుతుంది.

రాజస్థాన్‌లో దశలవారీగా మద్యనిషేధం అమలుకు నిర్ణయం

జైపూర్, మే 29 (యు. ఎన్. ఐ)

రాజస్థాన్‌లో దశలవారీగా మద్య నిషేధం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంగైకొన్నది. ఈ నిర్ణయం అమలుకై జారీచేయదలచిన ఆర్డినెన్స్‌ను రాష్ట్రపతి ఆమోదానికై ప్రభుత్వం పంపినది.

మధ్యప్రదేశ్ ఆర్డినెన్స్ తరహాలోనే ఇది ఉంటుంది.

విషాహారం తిని ఐదుగురు బాలల మృతి: 24 మందికి అస్వస్థత

జోధ్‌పూర్ (మహారాష్ట్ర) మే.29 (పి.టి.ఐ)

స్థానికంగా ఉన్న ఒక హోటల్‌లో నిన్న బజ్జీలు తిన్న ఫలితంగా ఐదుగురు బాలురు మరణించారు. మరో 19 మంది జబ్బుపడి ఇక్కడి సివిల్ ఆసుపత్రిలో చేరారు ఈ బజ్జీలలో ఏదో విషపదార్థం కలిసి ఉండవచ్చునని అనుమానిస్తున్నారు

నిన్న అర్ధరాత్రి వరకు 24 మందిని ఆసుపత్రిలో చేర్చుకొన్నారు. వారిలో నేటి ఉదయానికి ఐదుగురు బాలురు మరణించారు. ఇద్దరు గర్భిణులతో సహా మరో నలుగురి పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నట్టు తెలుస్తున్నది.

హోటల్‌నుండి స్వాధీనం చేసుకొన్న పిండి ప్రిమిక్స్ హార్ బొమ్మరాం నాసవ వేస్తున్నదని జోధ్‌పూర్ పోలీసులు చెప్పారు.

యూనివర్సిటీ సహకార స్టోర్స్‌లో పాఠ్యపుస్తక విభాగం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, మే 29

ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు, సిబ్బంది, అధ్యాపకుల సహకార స్టోర్స్‌లో పాఠ్యపుస్తకాలు పౌరశాల విభాగానికి కేంద్ర సహకార శాఖామంత్రి శ్రీ గురుపాదస్వామి నేడు ప్రారంభోత్సవం చేసారు.

విద్యార్థుల సహకార కార్యక్రమాలు విస్తరించాలని మంత్రి తీర్మానించారు.

రాష్ట్ర సహకార శాఖామంత్రి శ్రీ విజయభాస్కర రెడ్డి హాజరైనారు శాసన రిజిస్ట్రార్ శ్రీ దేశ్‌పాండే, యూనివర్సిటీ అధికారులు కూడా హాజరైనారు.

ఫరాకా బరాజ్‌పై మంత్రుల చర్చలకై పాకిస్తాన్ పునరభ్యర్థన

జాతీయ అసెంబ్లీలో మంత్రి గఫార్ ఖాన్ ప్రకటన

న్యూఢిల్లీ మే 29(యు.ఎన్.ఐ)

ఫరాకాబరాజ్ సమస్యపై అధికార స్థాయి చర్చలకు రావాలని పాకిస్తాన్ భారత ప్రభుత్వాన్ని కోరగలదని పాకిస్తాన్ మంత్రి నవాబ్‌జాదా అబ్దుల్ గఫార్ ఖాన్ నేడు పాక్ జాతీయ అసెంబ్లీలో ప్రకటించారు.

ఢిల్లీలో నిపుణుల సమావేశం జరిగిన తరువాత ఉన్నతస్థాయి చర్చలు జరుపవలసిన తరుణం ఆసన్నమైనదని పాక్ మంత్రి అన్నట్టు పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

నిపుణుల చర్చలు జరుగగానే ఫరాకాబరాజ్ సమస్యపై చర్చించడానికి ఉభయదేశాల మంత్రులు సమావేశం కావాలని స్వర్గీయ సెర్మా అయూబ్ ఖాన్‌తో ఒడంబడిక కుదుర్చుకొన్నారని ఆయన ఈ సందర్భంలో జ్ఞాపకం చేసారు.

దక్షిణకొరియా పడవ ఉత్తరకొరియన్ల స్వాధీనం

సియోల్, మే 29 (ఎ.పి)

కొరియా తూర్పుతీర ప్రాంతంలో చేపలు పడుతున్న తమ పౌరుడు ఉత్తర కొరియావారు స్వాధీనపరచుకొన్నారని దక్షిణకొరియా పోలీసులు తెలిపారు. పడవలో 5 మంది దక్షిణకొరియన్లు ఉన్నారు.

బాన్ నిరంకుశ చట్టానికి నిరసనగా విద్యార్థుల ప్రదర్శన

బాన్, మే 29 (రాయిటర్)

బాన్ ప్రభుత్వ నిరంకుశాధికారాలు శాసనంపట్ల నిరసనగా పశ్చిమ జర్మనీ అంతటా నేడు వేలాది విద్యార్థులు ప్రదర్శనలు జరిపారు.

ఈ శాసనం బిల్లు తృతీయ పఠనం నేడు జరుగుతున్న సందర్భంగా భారీ ప్రదర్శనలో జరిపారు.

విశ్వహిందూ పరిషత్ నగరశాఖ ప్రారంభోత్సవం

సికిందరాబాద్, మే 29

విశ్వహిందూ పరిషత్ నగరశాఖకు శ్రీ కంచి రామకృష్ణ అధ్యక్షుడు శ్రీ శంకరాచార్యులవారు మే 30 గురువారంనాడు సాయంత్రం 6-30 గంటలకు సికిందరాబాద్ మహాబుల్ కాలేజి ఆవరణలో ప్రారంభోత్సవం గావిస్తారు. న్యాయమూర్తి శ్రీ హెచ్. ఆనందరామయ్య అయ్యర్ అధ్యక్షత వహిస్తారు. అఖిలభారత విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. ఆప్టే దేవాయశాఖ కమిషనర్ శ్రీ కొండవల్లి రామదేవరావు ప్రసంగిస్తారు.

బి. కామ్ పరీక్షా ఫలితాలు

HYDERABAD, May 29

The following is the provisional list of results of the B.Com. (Old) Part II Examination, held by Osmania University in March/April 1968:

Roll No .56, Mr. A. Bikshapathi has passed in First Class, Roll No. 321 has passed in Second Class.

Pass class

Roll Nos: 3 5 8 53 66 68 77. 140 46 49 69 71 73. 223 30 63 74 80. 308 09. 2229.

Following have passed in the Group(s) mentioned against their Roll Nos:

Roll No: 4 A, B, C (Old); 6 A, C; 14 B; 15 B; 18 A; 19 B; 20 A; 24 B; 25 B; 26 B; 42 A, D (Old); 45 B; 52 A, B (Old); 55 A, B; 58 A, B; 60 B; 63 B; 72 B, C; 73 C; 74 A, C; 78 C (Old); 79 A (Old); 82 B; 83 B; 85 A, B; 86 A, B; 89 A; 90 A; 94 B, C; 96 A (Old); 97 A.

101 A; 03 A; 05 A; 06 A, 07 A; 10 B; 12 B; 14 C (Old); 17 C; 18 C (Old); 19 C (Old); 21 C; 22 D (Old); 26 A; 28 A; 29 A (Old); 31 C (Old); 39 A; 47 A, C (Old); 48 C; 50 A; 52 A, B; 53 A, B; 54 A, B; 55 B, C; 56 B, 58 A, 59 A; 61 A; 62 B; 63 B; 65 C (Old); 66 C; 68 B; 70 B; 75 B; 77 D (Old); 80 A; 81 B; 82 A; 84 A, B; 85 B; 86 B; 87 B; 88 A, B; 89 A; 90 B; 91 A, B; 93 A, D (Old); 95 C; 98 B; 99 B.

200 B; 01 B; 02 B; 03 B; 04 B; 05 C (Old); 15 A; 24 B; 26 A; 34 A, C, D (Old); 35 A, B; 36 A, B; 37 A, B; 38 B; 39 A, B; 40 A, B; 41 B; 42 B; 43 B; 46 B, 48 A; 49 A (Old); 52 A; 54 B; 55 B; 56 B; 58 C (Old); 59 C (Old); 61 D (Old); 62 D (Old); 65 B; 66 A, B; 68 A; 70 A; 71 C (Old); 77 C; 79 B; 83 A, B; 84 A, B; 85 A, B; 86 A; 87 B; 88 A, B; 89 A, B; 90 A, B, 91 A, C; 92 A; 94 A; 96 A; 97 B; 98 B; 99 B.

300 B; 01 B; 03 C; 04 B; 05 B; 10 C; 11 A, B; 13 B; 14 B; 15 B; 19 B; 20 B; 24 B; 29 B; 32 B; 44 B; 46 B; 47 B, C; 48 B; 49 B; 50 C (Old).

2235 C; 36 B, C; 37 A, B; 89 C; 41 A; 42 D (Old).

The memo. of marks of the above examination will be despatched to the Principals of the respective colleges after June 6, says Controller of Examinations.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సమీకృత పాల సరఫరా కేంద్రం

టెండర్ నోటీసు

సమీకృత పాల సరఫరా కేంద్ర ఆవరణ, లాలాపేట, సికిందరాబాద్-17 క్యాంటీన్ ప్రారంభించుటకు, అనువంగల క్యాటరర్ల నుండి 22-6-68 వరకు దిగువ తెల్పిన వారిచే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు దిగువ తెల్పిన తేదీ, సమయంలో తెరువబడును, ఆ సమయంలో టెండరుదారులు లేదా వారి అధికారిత ప్రతినిధులు హాజరు కావచ్చును.

వరుస సంఖ్య	పని పేరు:	ధరావతు	పేల్స్‌టాఫ్‌తోసహా టెండరు డాక్యుమెంట్ల ఖరీదు	కంట్రాక్టు గడువు	టెండర్లు తీసుకొనే ఆఖరు తేది	టెండరు తెరచే తేది
1.	సమీకృత పాల సరఫరా కేంద్ర ఆవరణ, లాలాపేట, సికిందరాబాద్-17లో క్యాంటీన్ ప్రారంభించుట.	రు. 500-00	రు. 5-15	ఒక సంవత్సరం	22-6-68 మధ్యాహ్నం 2-00 గంటల వరకు	22-6-68 మధ్యాహ్నం 3-00గంటలు

1. వివరణాత్మకమైన స్పెసిఫికేషను, నిబంధనలు గలిగియున్న టెండర్ ఫారాలు, లిఖితపూర్వకమైన దరఖాస్తుపైన, ప్లాంట్ మేనేజర్, సమీకృత పాల సరఫరా కేంద్రం, లాలాపేట, సికిందరాబాద్-17 నుండి: ఆఫీసు పని రోజుల్లో 27-5-68 నుండి 20-6-68 వరకు పని సమయాలలో టెండర్ ఫారం ఖరీదు చెల్లించిన చలాన్ రసీదు చూపించి పొందవచ్చును. యీ పైకము "124 CAPITAL OUTLAY ON SCHEMES OF GOVERNMENT TRADING — K — INTEGRATED MILK PROJECT —1— MILK POWDER FACTORY, VIJAYAWADA-8. RECEIPTS AND RECOVERIES ON CAPITAL ACCOUNT (B). OTHER RECEIPTS — SALES PROCEEDS OF TENDER FORMS" క్రింద చెల్లించవలెను.

2. ధరావతు పైకమును పైన పేర్కొన్న ప్రకారం దిగువ తెల్పిన అకౌంటు పద్దుక్రింద స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌లో చెల్లించవలెను. ఒరిజినల్ చలాన్

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధం తీర్మానానికి సవరణలు

వ్యతిరేకులను సంతృప్తిపరచడంకోసం రష్యా, అమెరికాల కొత్తయత్నం

రాజ్యరాజ్యసమితి, మే 29 (ఎ. పి) అణ్వస్త్ర వ్యాప్తి నిరోధం ఒప్పందానికి ఆమోదంగా మరికొన్ని వోటు పొందించడానికిగాను జనరల్-అసెంబ్లీలో పరిశీలనలోనున్న తీర్మానంలో నేడు కొన్ని మార్పులు చేశారు.

ఈ తీర్మానం ప్రతిపాదించిన పోలిష్ యూనియన్, అమెరికా, మరో 27 దేశాలు మొదటి తీర్మానాన్ని సవరిస్తూ, మార్పులతో కొత్త తీర్మానం సమర్పించాయి. అసెంబ్లీ ప్రధాన రాజకీయ సంఘంలో ప్రస్తుతం జరుగుతున్న చర్చలో వచ్చిన ఆక్షేపణలను కొలగించడం ఈ మార్పుల ఉద్దేశ్యం.

చర్చలో పాల్గొన్నవారు ఈ విధంగా వాదించారు: 1. అణ్వాయుధాలున్న దేశాలు వాటి నిర్మూలనకు పూనుకోవాలని గట్టిగా కోరాలి. 2. అణ్వాయుధాలు లేని దేశాలకు అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించుకొని హక్కులను వివరించాలి 3. వాటికి అణ్వాయుధాల ప్రమాదం లేకుండా దాడి జరగకుండా హామీ ఇవ్వాలి. 4 ఆగస్టు సెప్టెంబర్ మాసాలలో జెనీవాలో జరగనున్న అణ్వస్త్ర రహిత దేశాల సభ ముగిసే వరకూ అసెంబ్లీ ఈ తీర్మానాన్ని ఆమోదించరాదు.

మొదట ప్రతిపాదించిన తీర్మానంలో అసెంబ్లీ ఈ ఒప్పందాన్ని ఆమోదిస్తున్నది అని ఉన్నది. సవరించిన తీర్మానంలో నిర్ణయం చేస్తున్నది అని మాత్రమే ఉన్నది.

అణ్వాయుధాల నిర్మాణంలో పోటీని అంతంచేయడానికి ఈ ఒప్పందం తరువాత కట్టుదిట్టమైన చర్యలు గైకొనడం అవసరమని అసెంబ్లీ ఆంగీకరిస్తున్నది అని మొదటితీర్మానంలోఉన్నది ఈ చర్యలు సార్వజనీనంత్వంలో గైకొనడం అవసరం అని సవరించిన తీర్మానంలో ఉన్నది.

మొదటి తీర్మానం అణ్వాయుధ వ్యాప్తిని నిరోధించవలసిన తక్షణావశ్యకతను ప్రాముఖ్యాన్ని హెచ్చిచెప్పినది. అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించుకోవడాన్ని పెంపొందించడానికి అంతర్జాతీయంగా సహకారభావాన్ని దృఢతరం చేయడం అవసరం అన్నమాటలను కొత్తతీర్మానం తొలగించినది

సవరించిన తీర్మానంలో ఒక కొత్త పరిచ్ఛేదం చేర్చారు ఒప్పంద లోని అంశాలను అమలుజరపడానికి అణుశక్తి శాంతియుత ప్రయోజనాలకు వినియోగించుకోవడానికి సంతకంచేసిన దేశాలకు హక్కులను వివరించాలి 3. వాటికి అణ్వాయుధాల ప్రమాదం లేకుండా దాడి జరగకుండా హామీ ఇవ్వాలి. 4 ఆగస్టు సెప్టెంబర్ మాసాలలో జెనీవాలో జరగనున్న అణ్వస్త్ర రహిత దేశాల సభ ముగిసే వరకూ అసెంబ్లీ, ఈ తీర్మానాన్ని ఆమోదించరాదు.

మొదట ప్రతిపాదించిన తీర్మానంలో అసెంబ్లీ ఈ ఒప్పందాన్ని ఆమోదిస్తున్నది అని ఉన్నది. సవరించిన తీర్మానంలో నిర్ణయం చేస్తున్నది అని మాత్రమే ఉన్నది.

అణ్వాయుధాల నిర్మాణంలో పోటీని అంతంచేయడానికి ఈ ఒప్పందం తరువాత కట్టుదిట్టమైన చర్యలు గైకొనడం అవసరమని అసెంబ్లీ ఆంగీకరిస్తున్నది అని మొదటితీర్మానంలోఉన్నది ఈ చర్యలు

నేనే చూడండి
సుబాష్
ముషీరాబాద్ హైదరాబాద్
రోజూ 3 ఆటలు: 2-45, 6-00, 9-30
విజయ ప్రొడక్షన్స్
గుండమ్మ కథ
ఎన్.టి. రామారావు, నాగేశ్వరరావు
సావిత్రి, జమున, ఎస్. వి. రంగారావు

4వ సంవత్సర వారం

ప్రజ్ఞాశాలియైన ఇంజనీరు శ్రీ నరసింహారావు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మే 29

శ్రీ జి. వి. నరసింహారావు కేంద్ర జల విద్యుచ్ఛక్తి కమిషన్ అధ్యక్షుడుగా నియమితులై వెడుతున్నారు.

ఆయన ఇదివరకు రాష్ట్రపబ్లిక్ పరీక్షల అదనపు కార్యదర్శిగా, రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నిటిపై నిర్వహణజరిపే అధికారిగా ఉన్నారు.

1912 ఫిబ్రవరి 13వ తేదీన జన్మించిన శ్రీ నరసింహారావు అసిస్టెంట్ ఇంజనీర్ల పదవులలో కొత్త వారని చేరుగా నియమించడానికి మద్రాసు పబ్లిక్ సర్వీసు కమిషన్ జరిపిన ఇంటర్వ్యూలో ప్రథములుగా నెగ్గారు.

తమ శాఖలో అనన్యసామాన్యమైన కృషిచేసినందులకుఆయనకు రావు బహదూర్ బిరుదులనిచ్చారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టులో ఆయనకు చర్యావు డిజైనింగ్ హెడ్ నిర్మాణం పూర్తయేవరకు సంబంధం ఉన్నది.

1962లో కృష్ణమ్మ తుడిపిగుళ్ళు చూసినప్పుడు శ్రీరావు రెండుబారాలు నిర్విరామకృషిజరిపి పగుళ్ళను పూడ్చివేసి నంట లను కాపాడారు.

శ్రీరావు ఆస్ట్రేలియా, ఇంపాన్ రష్యాదేశాలకు భారత ప్రతినిధివర్గంలో సభ్యులుగా కొన్నిసార్లు, జపాన్‌కు వెళ్ళారు యుగోస్లావ్ కార్యబృందంలో భారతీయ నిపుణుడుగా పనిచేశారు.

భద్రాచల దేవాలయ దేవస్థానం అధికారి

భద్రాచలం, మే 29 (పి.టి.ఐ)
భద్రాచలం సీతారామ చంద్రస్వామి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగా శ్రీ పి. సీతారామయ్య ఈ నెల 24న పదవీస్వీకారం చేశారు.

నేపాల్ ఉపప్రధానితో చర్చలు ఫలించినట్టు చౌ ఎన్ లై ప్రకటన

న్యూఢిల్లీ, మే 29 (పి.టి.ఐ)
అంతర్జాతీయ సమస్యలపై ఇటీవల పెకింగ్‌లో నేపాల్ ఉప ముఖ్యమంత్రి శ్రీ కీర్తినిధి బిస్తాతో జరిపిన చర్చలు సంతృప్తికరమైనవని చైనా ఉప ప్రధాని మార్షల్ చెన్ యీ నేడు ప్రకటించారు.

శ్రీ బిస్తా విశ్రాంతి తీసుకున్న విందులో మాట్లాడుతున్న సందర్భంలో చౌ ఎన్ లై ప్రకటన చేశారు.

విందుకు హాజరైన వారిలో ప్రధాని చౌ ఎన్ లై కూడా ఉన్నారు.

ఉభయ దేశాల మధ్య ఆర్థిక సాంకేతిక సహకారాన్ని గురించి ముఖ్యంగా చర్చించామని చెన్ యీ తెలిపారు.

చైనాలో నేపాల్ సంబంధాలు పొరుగు రాజ్యాలపట్ల పాటించ వలసిన ధర్మంవైపు, అంతర్జాతీయ వ్యవహారాలలో జోక్యం కలిగించుకోకుండా ఉండడంపైన ఆధారపడి ఉందని శ్రీ బిస్తా అన్నారు.

రాజ్యాంగ సమితిలో చైనా కుసభ్యత్వం కావాలని నేపాల్ గట్టిగా కోరినదని ప్రజారిపబ్లిక్ చైనాలోకి ఉన్నదిగాని రెండువైపులా లేవని నేపాల్ ఖండించగా చెప్పా వస్తున్నదని కూడా ఆయన అన్నారు.

ఉభయ దేశాలమధ్య ఇటీవల కుదిరిన కొత్త వాణిజ్య ఒప్పందం సమానప్రతిపత్తి తత్వాలు, పరస్పర ప్రయోజనాలతోను కుదురుకున్నట్టు పటేదని ఆయన అన్నారు. ఇటీవల సాంస్కృతిక పాంస్కృతిక విప్లవం పరిణామాలు, వ్యవసాయిక తదితర రంగాలలో చైనా బ్రహ్మాండమైన అభివృద్ధి సాధించినదని కూడా చెన్ యీ సందర్భంలో చెప్పారు.

బొగ్గు ఎగుమతి చేసే రేవుకార్మికుల వేతనాల హెచ్చింపు

బొంబాయి మే 29 (యు ఎన్ ఐ)
బొంబాయి రేవులో బొగ్గు ఎగుమతి దిగుమతులు చేసే కార్మికులకు 30 శాతం వేతనాలు కడుపు భత్యం పెంచడానికి నేడు ఒప్పందం కుదిరినది

రేవు కార్మికులు కేంద్ర వేతనాల సంఘం సిఫారసు చేసిన మేరకు యీ వేతనాల హెచ్చింపు అమలు చేస్తున్నారు

కేంద్ర కార్మికశాఖ కమిషనర్ జోక్యం చేసుకోవడంవల్ల యీ ఒప్పందం కుదిరినది.

ఒరిగాన్ రాష్ట్ర ప్రైమరీ ఎన్నికలో కెన్నడీపై మెకార్తీ గెలుపు

పోర్ట్‌లాండ్, మే 29 (రాయిటర్)
అమెరికా అధ్యక్ష ఎన్నికకు డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థిత్వానికి జరిగిన ఒరిగాన్ రాష్ట్ర ప్రైమరీ ఎన్నికలో రాబర్ట్ కెన్నడీపై సెనేటర్ యూజీన్ మెకార్తీ ఘనవిజయ సాధించారు. మెకార్తీకి డెమొక్రాటిక్ పార్టీ వోట్లలో 44 శాతం రాగా, కెన్నడీకి 37 శాతం మాత్రమే వచ్చాయి. కెన్నడీ తన ఓటమిని అంగీకరించారు.

సెనేటర్ మెకార్తీకి రాష్ట్ర ఎన్నికలో గెలుపొందుతారని కొలంబియా బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ జోస్యం చెప్పింది.

రాజస్థాన్‌లో కమతాల గరిష్ఠ పరిమితి అమలుకు చర్యలు

జైపూర్, మే 29 (పిటిఐ)
కమతాలకు గరిష్ఠపరిమితి చట్టం అమలు ప్రథమదశగా 90 ఎకరాలకు మించి వ్యవసాయ భూములను స్వాధీనపరచుకోవాలని రాజస్థాన్ ప్రభుత్వం నేడు నిర్ణయించుకొన్నది.

30 ఎకరాలకు కమతానికి గరిష్ఠపరిమితిగా చట్టం పేర్కొంటున్నది. ఈ యేడు ఆగస్టు 5 లోగా ప్రథమదశ ముగుస్తుంది

మూడు ముస్లిం దేశాలకు ఉమ్మడి మార్కెట్

న్యూఢిల్లీ, మే 29 (యు ఎన్ ఐ)
పాకిస్తాన్, టర్కీ, ఇరాన్ దేశాలు ఒక ఉమ్మడిమార్కెట్‌ను ఏర్పాటు చేసుకోవాలని ఇరాన్‌రాజు సూచించినట్టు పాకిస్తాన్ రేడియో ఒక వార్తను ప్రసారంచేసినది.

అలాటి మార్కెట్ స్థాపనకుముందు ఈ మూడు దేశాలు సహకార విషయంలో పరస్పరం రాయితీలు ఇచ్చుకోవాలని ఆయన సూచించారు.

లెనార్డ్
రెఫ్రిజిరేటర్



శ్రేష్ఠ ప్రమాణాలు
286 లీటర్లు (10.1 క్యు.అ.)
మరియు 176 లీటర్లు (6.2 క్యు.అ.)
రెఫ్రిజిరేటర్ మీద ప్రత్యేక ఫీచర్లు
మేకింగ్
విడదీయదగిన కాళ్ళు మెరుగుపరచడం
విద్యుచ్ఛక్తి కత్తి కట్టడం
పండ్ల మరియు కూరగాయల ప్రత్యేక డి.టి.ఎస్. & డి. రేట్ కంట్రోల్ కండిషనింగ్
పూర్తి డిస్టిల్డ్ వాటర్
V. 143 TEL

BLUE STAR
బ్లూ స్టార్ ఇంజనీరింగ్ కం. (బొంబాయి) ప్రైవేట్ లిమిటెడ్
7-1-21 బేగంపేట్, హైదరాబాద్-16
శాఖలు:
హైదరాబాద్
పింబాక్ సేల్స్ & సర్వీసు
పైపిల్ లిమిటెడ్
కోర్టు లేన్
హైదరాబాద్
ఎయిర్ కండిషనింగ్ కార్పొరేషన్
142 రాష్ట్రపతి రోడ్
పోలంకి ఎస్టేట్స్
రాష్ట్రపతి రోడ్

Liberal



లిబరల్
5/6 హెచ్. పి. 650 ఆర్. పి. ఎమ్
డీసెల్ ఆయిల్ ఇంజన్
దక్షిణ దేశమ సిటా అభిస్తాయి
స్టాకిస్టు
దక్కన్ డీసెల్స్
హిల్ పిధి, నిజాంబాద్-3

Jenby Pilot
సీలింగ్ రోజెస్
Ref. No. C. R. 7

హైదరాబాద్ పిలుపు

మీ దీర్ఘమైన వ్యాధులకు
కవిరాజ్ పండిత్ దుర్గాదత్తశర్మ
వైద్యవాచస్పతిని
సంప్రదించండి!
హైదరాబాద్: 1968 జూన్ 1,2 తేదీలు: కింగ్ కోఠీరోడ్‌లోని జాన్ మహల్ హోటల్ నందు ఉ: 7-8 నుండి 1-00 గంటల, సాయంత్రం 4-00 నుండి 7-00 గంటల వరకు ఫోన్: 85591.
సమయం మించకుండుటకు వీరు విమానంలో ప్రయాణం చేయుదురు.
పై కార్యక్రమాన్ని గమనించి, జాతి అనుభవపూర్వకమైన వైద్య సలహాను పొందండి.
గు. డెబ్బులు, వరముల బలహీనత అతిర్తము, రక్తదోషము, పిత్తి, హిస్టీరియా, వక్షోరుబ్బులు, అలోగర్తం, లగ దరవ్యాధి, ఉబ్బసం మూలశంకనసి. మరియు అనేక ఇతర దీర్ఘమైన వ్యాధులు.
కల్పఫార్మసి
నవరత్నబోర్
(పురాణ రోడ్
అలంబర్ సిటీ.

అందంగా కనిపించుటకు
ఫ్యాన్సీ, కొత్త స్టాకులోవున్న
కొత్త నమూనాల
చీరెలు
డ్రెస్ వస్త్రాల నుండి
చెరిన్ చెరికాటన్
కాటన్ సూటింగులు,
షర్టింగులు
మీకు వచ్చిన వాటిని ఎన్నుకోండి
క్వాలిటీ క్లాత్ సెంటర్
జెన్సీవిధి పోలీస్ స్టేషన్ ఎదుట
మహాత్మాగాంధీరోడ్ సికింద్రాబాద్
ఫోన్: 76624
(Khan & Sons)

డాక్టరవండి
పోస్టుగ్రాజుయేటు డిప్లమా పట్టభద్రులు ఎమ్.డి. హెచ్ డిప్లమా పొందండి. ఉపాధ్యాయులకు ఖాళ్ళు కలవు.
HIND HOMEOPATHIC COLLEGE. (ABS), Sonepat (Haryana).

భారత బర్మా గస్తీ చర్యలవల్ల నాగా విద్రోహుల ఆటకట్టు

కోహిమా, మే 29 (పిటిఐ)
అవకాశం చూచుకుని సరిహద్దుదాటిపోవాలని సరిహద్దు సమీపంలో కాచుకుని ఉన్న నాగా విద్రోహులగుంపు నాగాలాండ్ బర్మా సరిహద్దులపై బర్మా సరిహద్దు గస్తీదళంలో ఘర్షణలో పలువురు నాగాలు మరణించారన్న వార్త విని పారిపోయారు.

ఈ సమాచారాన్ని అందజేస్తూ ఒక అధికార ప్రతినిధి మరికొందరు విద్రోహులను చైనా పంపి వారికి అక్కడ సైనిక శిక్షణ ఇప్పించడానికి విద్రోహుల నాయకులు వేసుకున్న పథకం సరిహద్దులో ఇండియా బర్మా గస్తీ చర్యలవల్ల విఫలమవుతున్నదని అన్నారు.

పిలిప్పైన్స్ కమ్యూనిస్టు వ్యతిరేక విధానం సడలింపు

మనిలా, మే 29 (యుపిఐ)
కమ్యూనిస్టు వ్యతిరేక విధానాన్ని పిలిప్పైన్స్ నేడు మరికొంత సడలించుకొని కమ్యూనిస్టు చైనా తో సహా కమ్యూనిస్టుదేశాలతో వాణిజ్య సంబంధాలు నెరపుచుకోవాలని నిర్ణయించుకొన్నది.

చైనా మినహా, మిగిలిన కమ్యూనిస్టుదేశాల ప్రతినిధులు పిలిప్పైన్స్ సందర్శించడానికి అనుమతించారని కూడా ప్రభుత్వశాఖల కమిటీ సిఫారసు చేసింది.

మద్రాసురాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర రేట్లపై కరువుభత్యం

మద్రాసు మే 29 (పి టి ఐ)
కేంద్ర ప్రభుత్వ సిబ్బందికి అమలుపరుస్తున్న కరువుభత్యానికి సమానమైన మొత్తం తమ ఉద్యోగులకు ఇవ్వాలని నిర్ణయం చేసినట్టు మద్రాసు ప్రభుత్వం నేడు ప్రకటించింది. కొత్త రేట్లు జూన్ 1 నుండి అమలులో వస్తాయి.

ఫస్టుక్లాసుమెజిస్ట్రేటుగా జిల్లా రెవెన్యూ ఆఫీసర్ల నియామకం

హైదరాబాద్, మే 29 (యు.ఎన్.ఐ)
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాష్ట్రంలో ఉన్న జిల్లా రెవెన్యూ ఆఫీసర్లందరినీ ఆయా జిల్లాల ఫస్టుక్లాసు మెజిస్ట్రేట్లుగా నియమించింది.

ఫస్టుక్లాసు మెజిస్ట్రేట్లుగా ఉన్న జిలా రెవెన్యూ ఆఫీసర్లను ఆయా జిల్లాల అడిషనల్ మెజిస్ట్రేట్లుగా కూడా ప్రభుత్వం నియమించింది.

కంటోన్మెంట్‌లో గృహ నిర్మాణంపై నిర్బంధాల సడలింపునకు విజ్ఞప్తి

హరిజనవాడలను సందర్శించిన సందర్భంగా గవర్నర్‌కు అభ్యర్థన

సికింద్రాబాద్ మే 29
రాష్ట్రగవర్నర్ శ్రీ బండూభాయ్ దేశాయ్ నేడు కంటోన్మెంట్ ప్రాంతంలోగల అమ్మీనగర్ హరిజనవాడలను సాంఘిక సంక్షేమ శాఖ సందర్శించారు.

శాసనసభ్యులు శ్రీ వి. రామారావు జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ బోజరెడ్డి హరిజనసంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్. జగన్నాథ్, నరసింహారావు ప్రభృతులు గవర్నర్‌కు సాదరస్వాగతంచెప్పారు. హరిజనుల గుడిసెలను, శ్రీప్రసన్నహనుమాన్ దేవస్థానాన్ని కూడా గవర్నర్ సందర్శించారు.

అనంతరం గవర్నర్‌ను బహిరంగ సభాస్థలివరకు ఊరేగింపుగా తీసుకువెళ్ళారు. బహిరంగసభకు శ్రీ బోజరెడ్డి అధ్యక్షత వహించారు. వివిధ సంఘాలకు చెందిన కార్మికులు గవర్నర్‌కు పూలమాలలతో ముంచెత్తి వేశారు.

కంటోన్మెంట్ ప్రాంతంలో భవనాల నిర్మాణం నిబంధనలను సడలించవలసినదిగాను ప్రభుత్వఖాళీస్థలాలను హరిజనులకు ఇళ్ళస్థలాలుగా కేటాయించాలని కోరారు.

పాటిల్‌కు నిజలింగప్ప వీడ్కోలు కానుక

బెంగళూరు, మే 29 (యుఎన్ఐ)
మైసూరు ముఖ్యమంత్రి పదవీ విరమణచేసిన శ్రీ నిజలింగప్ప తన స్థానానికి ఎన్నికైన శ్రీ వీరేంద్ర పాటిల్‌కు వీడ్కోలు కానుకగా బంగారం పూలు ఉన్న ఒమీగా వేలిగడియారాన్ని బహూకరించారు. కొన్నేండ్ల క్రితంగా జెంగుమూర్ కువచ్చిన సందర్భంలో పాటిల్ అదే రకమైన ఈ గడియారాన్ని శ్రీ నిజలింగప్పకు బహూకరించారు.

శ్రీ వీరేంద్రపాటిల్‌ను హార్దిక్య పురస్సరంగా వెంటపెట్టుకొని సచివాలయానికి తీసుకువెళ్ళి కార్యదర్శులు అప్పగించడమేగాక కానుకలు కూడా శ్రీ నిజలింగప్ప ఆయనకు బహూకరించారు.

వచ్చేవారంలో హెచ్.ఎస్.సి. పరీక్ష ఫలితాల ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మే 29
ఉస్మానియా యూనివర్సిటీ హెచ్. ఎస్. సి. పరీక్షాఫలితాలు వచ్చేవారంలో ప్రకటిస్తారు.

టాబ్యులేషన్ పని దాదాపు పూర్తయినట్టు తెలుస్తున్నది. గత సంవత్సరం కన్నా యీ యేడు ఎక్కువమంది విద్యార్థులు పరీక్షలో కృతార్థులైనట్టు తెలుస్తున్నది గత సంవత్సరం 85 శాతం విద్యార్థులు పరీక్షలలో కృతార్థులైనారు. ఈ సంవత్సరం 80 వేల మంది పరీక్షలకు హాజరైనారు.

తెలంగాణా మల్టీపర్పస్ పరీక్షాలు వచ్చేనెల 8వ తేదీ తరువాత, ఆంధ్రా మల్టీపర్పస్ ఫలితాలు 4వ తేదీ తరువాత ఎస్.ఎస్.ఎల్.సి. ఫలితాలు జూన్ 7వ తేదీలోగాను ప్రకటనకు సిద్ధమవుతాయని తెలుస్తున్నది.

శాసనమండలి సభ్యుడుగా అన్నాదురై ప్రమాణ స్వీకారం

మద్రాసు, మే 29 (యు ఎన్ ఐ)
శాసనమండలి సభ్యుడుగా మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై నేడు పదవీప్రమాణ స్వీకారం చేశారు. మద్రాసు స్థానిక సంస్థల నియోజకవర్గం నుండి ఇటీవల ఎన్నికలో అతడు గెలుపొందారు.

మీ డబ్బు వృద్ధి చెందటం చూడండి. యూనిట్లు కొనండి.

యూనిట్లలో పెట్టుబడి పెట్టి, మీ డబ్బు త్వరగా వృద్ధి చెందటం చూడండి. యూనిట్లు మీ డబ్బుకు భద్రతనిస్తాయి. ఒడుదుడుకులు లేని ఆదాయాన్నిస్తాయి. సొమ్ముగా మార్చుకోవటంలో సౌలభ్యమందించి. వన్నులో ఆకర్షణీయమైన రాయితీలందిస్తాయి. మొదట 1,000 రూపాయల ఆదాయపన్నుపై వన్ను వుండదు.

యూనిట్లు కొనటం సులభము! 14,000 పోస్టాఫీసులలోను, 4,000 ప్రముఖ బ్యాంకు బ్రాంచీలలోను యూనిట్లు అమ్మబడుతున్నాయి. ఎజెంట్ల ద్వారా, స్టాకు బ్రోకర్లద్వారా కూడా ఇవి లభ్యమవుతాయి.



యూనిట్ ట్రస్టు ఆఫ్ ఇండియా
బొంబాయి, న్యూఢిల్లీ
కలకత్తా, మద్రాసు

ఆఖరి రోజు

రీగల్-పైరబాబాద్
పైదరాబాద్
రోజూ 3 ఆటలు; 3-30, 6-30, 9-30
-దివ్యదర్శి రిలీజ్

ఆఖరి రోజు

రాయల్-పైదరాబాద్
ఆఖరి 3 ఆటలు. 2-30, 6-00, 9-30
దివ్యదర్శి

కమల్-పైదరాబాద్
నేడే చూడండి
ఉదయం 11.00 గంటలకు
ప్రతిజ్ఞా పాలన
(తెలుగు)
కాంతారావు, రాజశ్రీ, వాణిశ్రీ
3-6-68 నుండి
రాముడు-భీముడు

రపత్-(ముషీరాబాద్)
రేపటి నుండి ఆదివారం వరకు
ఉదయం 10-30 గంటలకు
మరువు-ప్రతిష్ఠ
(తెలుగు)
తా: యన్. టి. రామారావు, రేలంగి, అంజలిదేవి వగైరా.

బసంత్ పైదరాబాద్ నాజ్ కామారెడ్డి
రోజూ 3 ఆటలు: 3-00, 6-00, 9-30

పాడిపరిశ్రమ విధానంపై ఉమ్మడి మార్కెట్ దేశాల అంగీకారం

బ్రసెల్స్, మే 29 (రాయిటర్)

యూరప్ ఉమ్మడిమార్కెట్ దేశాల వ్యవసాయ మంత్రులు నిన్నటి నుండి సుదీర్ఘంగా చర్చలు జరిపి పాడి పరిశ్రమ ఉత్పత్తులు మార్గ గతుల విషయం సమష్టి విధానాన్ని రూపొందించారు వ్యవసాయోత్పత్తుల ఉమ్మడిమార్కెట్ సంస్థలో అది చెప్పుకోతగిన పురోగమనం.

తమ ఆదాయాలు తీవ్రంగా తగ్గిపోయే ప్రమాదం దృష్ట్యా సభ్య దేశాల వ్యవసాయదారులు ఒకవైపున తీవ్ర వ్యతిరేకతను వ్యక్తపరుస్తున్న తరుణంలో వ్యవసాయ మంత్రులు ఈ అగీకారానికి వచ్చారు.

ఈటప్పుడంతూలై 1 నుండి అమలులోకి వస్తుంది తత్ఫలితంగా పారిశ్రామికోత్పత్తులతోపాటు పాడిపరిశ్రమ ఉత్పత్తులు కూడా సభ్య దేశాలమధ్య స్వేచ్ఛగా ఎగుమతులకు మార్గం సుగమం కాగలదు.

సుదీర్ఘమైన చర్చల ఫలితంగా రూపొందిన రాజీపద్ధతి ఫ్రెంచి వ్యవసాయమంత్రి ఎడ్గార్ పౌరేకు విజయమని చెప్పవచ్చు. ఫ్రెంచి ప్రభుత్వంపై వ్యవసాయదారుల ఒత్తిడి అధికమైనది ఈ ఫ్రాన్స్‌లో ప్రభుత్వంపై తిరుగుబాటు ఇంకా ప్రకటించకుండా ఉన్నది వ్యవసాయ దారులు మాత్రమే అన్నది గమనార్హం.

వ్యవసాయోత్పత్తుల విషయంపై ఒప్పందం కుదరని పక్షంలో ఉమ్మడి మార్కెట్ దేశాల పారిశ్రామిక ఉత్పత్తులను తమ దేశంలోకి అనుమతించబోమని ఫ్రెంచి ప్రతినిధి లోగడ హెచ్చరించారు.

కాంగ్రెస్‌కు దీటు రాగల పార్టీ జనసంఘం
ఒక తేననిభండారీ ప్రకటన

(ఆంధ్రభూమి విలేకరి)

కర్నూలు, మే 29

కొండారెడ్డి బురుజు మైదానములో భారతీయ జనసంఘ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సుందర్ సింగ్ భండారీ బహిరంగ సభలో ప్రసంగిస్తూ మన దేశములో కాంగ్రెసుకు సమానముగా నిలబడగల పార్టీ జనసంఘము ఒక్కటే నని, కుల, మతాలు ప్రాతిపదికగా గల ప్రాంతీయ పార్టీలను ప్రజలు తోసి రాజనాలని అన్నారు. దేశములో జాతీయ సమైక్యతను ఏర్పాటు చేయగల శక్తి ఒక్క జనసంఘ పార్టికి మాత్రమే కలదని అన్నారాయన. ప్రస్తుతము దేశములో అధిక ధరలు, వానికి మించిన పన్నులు పెరగడానికి కారణము ప్రస్తుతము మన ప్రభుత్వము అనుసరించే ఆర్థిక విధానమేనని అన్నారు. అభివృద్ధి ప్రణాళికలను మన సాంప్రదాయాలను మన మనుష్య శక్తిని దృష్టిలో ఉంచుకొని రచించాలని అన్నారాయన.

జిల్లా జనసంఘశాఖ తరుపున 11 వేల నూట పదహారు రూపాయల నిధిని శ్రీ సుందర్ సింగ్ భండారికి సమర్పించారు. ఈ సమావేశానికి మార్గాపురం పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ గ్రంథె రమురామగుప్త అధ్యక్షత వహించారు.

ఆంధ్ర ప్రదేశ్ జనసంఘ పార్టి అధ్యక్షులు శ్రీ డి. సూర్యప్రకాశరెడ్డి కూడా ఈ సందర్భములో కీచక్ అవార్డు విషయంలో కేంద్రప్రభుత్వము తప్పుపడుగు వేసిందని విమర్శిస్తూ మాట్లాడారు.

జిల్లా జనసంఘ కార్యదర్శి శ్రీ పి. మల్లికార్జున శాస్త్రి వందన సమర్పణ చేశారు.

ఆళ్లగడ్డ తాలూకా అభివృద్ధికి పథకాలు
రాష్ట్రమంత్రులకు మెమోరాండం

(ఆంధ్రభూమి విలేకరి)

కర్నూలు, మే 29

ఆళ్లగడ్డ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ సభ్యులు శ్రీ టి. తిమ్మారెడ్డి ఇటీవల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఆయకట్టుల అభివృద్ధి మంత్రి శ్రీ కె. విజయభాస్కర రెడ్డి, నీటిపారుదల మంత్రి శ్రీ శిలం సిద్ధారెడ్డి, వ్యవసాయ శాఖామాత్యులు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డికి, ఆళ్లగడ్డ తాలూకాలో ప్రజాసామాన్య జీవన ప్రమాణాలను పెంచేందుకు అత్యావసరముగా కావలసిన అభివృద్ధి పనులను గురించి విన్నవిస్తూ మెమోరాండములు సమర్పించారు.

ఆళ్లగడ్డ తాలూకాలో కడప కర్నూలు కాలవ ఆయకట్టులో చేరని గ్రామాలకు, వ్యవసాయం కొరకు విద్యుచ్ఛక్తిని, సరఫరా చేసే విషయముగాను, అహోబిలము వద్దగల అటవీ ప్రాంతములో నీటి వనరులను కనిపెట్టుందుకు తగు సర్వేచేయించేందుకు, అహోబిల దేవాలయమునకు విద్యుద్దీపాల సౌకర్యాన్ని కలుగ జేసేందుకు తగు చర్యలు త్వరలోనే జరిపించగలమని ముఖ్యమంత్రి చెప్పారు.

కర్నూలు, కడప ఆయకట్టులో రెండు మూడు పంటలు వేసేందుకు అనుమతించే విషయాన్నేగాక డా. ఆయకట్టులో చేరిన గ్రామాలలో లోతైన బావులను త్రవ్వించే విషయాన్ని గూడా ప్రభుత్వము పరిశీలిస్తుందని శ్రీ తిమ్మారెడ్డికి ఆయకట్టు అభివృద్ధి మంత్రి హామీనిచ్చారు.

నీటిపారుదలశాఖ మంత్రి శ్రీ శిలం సిద్ధారెడ్డి ఆళ్లగడ్డ తాలూకాలో అతి ప్రాముఖ్యముగల "మఠము వారి చెరువు నీటి పారుదల పథకాన్ని" ప్రభుత్వము ఇదివరలోనే మంజూరు చేసిందని బడ్జెటు కేటాయింపులు లభ్యంకాగానే ఈ పథకము పని ప్రారంభమవుతుందని తెలిపారు.

వ్యవసాయశాఖ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి తనకు సమర్పించిన మెమోరాండమునకు జవాబు చెబుతూ ఆళ్లగడ్డలో మోసబి మున్న కుపండ్లను నిలువ చేసేందుకు విలయిన శీతెర్పిసెంటరును స్థాపించేందుకు, వ్యవసాయానికి లోతైన బావులు త్రవ్వేందుకు రిగ్ మిషనులు సరఫరా చేయడంలోను ప్రభుత్వము సరళ్ధ వహిస్తుందని శ్రీ జి. తిమ్మారెడ్డికి తెలిపారు.

నగరంలో నేడు

కళాభవనంలో సాయంకాలం ఆరు గంటలకు శ్రీ శీలా వీర్రాజు చిత్రాల ప్రదర్శనం.

ప్రేక్షకుల కోర్కె పై
రేపే మధ్యాహ్నం 2-30కు విడుదల
[ఒక వారం మాత్రమే]
మహాబూబ్స్ 'ఆస్' (టెక్నికలర్)
దర్శకత్వం: మహాబూబ్ ఖాన్ సంగీతం: నౌషాద్
దిలీప్‌కుమార్, నిమ్మి, బాదిర, ప్రేమ్‌నాథ్
అజంత-సికిందరాబాద్
రోజూ 3 ఆటలు; 2-30, 6-00, 9-30
—మూవీస్ ప్రైవేట్ లిమిటెడ్ రిలీజ్

అంజలిలో ఆఖరు 3 ఆటలు మాత్రమే
10వ సంయుక్త వారం
మదువరాని మహోజ్వల కుటుంబ గాథ

కథ, దర్శకత్వం: కె. బాలచందర్
(కొంతభాగం రంగుల చిత్రం)
ఎస్. వి. రంగారావు, జోగారావు, నాగభూషణం, కాంచన, రామకృష్ణ, జయంతి, చలం శాంతి
అశోక్-హైదరాబాద్ అంజలి-సికిందరాబాద్
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-00
రమేష్-నిజామాబాద్
కాంప్లి మెట్రోలు పూర్తిగా చల్లపు
—వి. దేవప్రసాద్ అండ్ కంపెనీ రిలీజ్

6 వ సంయుక్త వారం
ప్రేక్షకులు ప్రముఖంగా పొగడుచున్న చిత్రం



పద్మశ్రీ ఎస్. వి. రామారావు, ఎస్. వి. రంగారావు, జమున, పద్మనాభం, రేలంగి, మాస్టర్ రాజ్‌కుమార్.
దర్శకత్వం: ఎ. సి. త్రిలోక్ చందర్ ఎమ్. ఎ.
దీపక్ హైదరాబాద్ ప్యారడైజ్ సికిందరాబాద్
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
రామా వరంగల్ అశోక్ నిజామాబాద్
వెంకటలక్ష్మి ఖమ్మం నాగేశ్వర్ కొత్తగూడెం
మూవీస్ ప్రైవేట్ లిమిటెడ్ రిలీజ్

గుండె మార్పుచికిత్స పొందిన వ్యక్తి మరణం

ఎడిన్‌బర్గ్ (స్కాట్‌లాండ్) మే 29

యూరప్‌లో మొట్టమొదటి సారిగా గుండె మార్పిడి చేయించుకొన్న లూయిస్ స్మిత్ నిన్నరాత్రి ఇక్కడ మరణించాడని ఎడిన్‌బర్గ్ రాయల్ చికిత్సాలయం ప్రకటించినది. అతని వయస్సు 15 సంవత్సరాలు

నేపాల్ పార్లమెంటుకు ఎన్నికలు

ఖాట్మాండూ, మే 29 (యుఎన్ఐ)

నేపాల్ జాతీయ పంచాయతిలో ఖాళీగా ఉన్న 30 స్థానాలకు ఈ నెల 30 నాడు, జూన్ 6 నాడు ఎన్నికలు జరుగుతాయని నేపాల్ ఎన్నికల కమిషన్ ప్రకటించినది. నేపాలుంచినీలలో తప్పుతక్కిన చోట్ల ఎన్నికలు జరుగుతాయి.

జూన్ 6 న విజయవాడలో డ్రైనేజి సిబ్బంది సభ

హైదరాబాద్, మే 29 (ఎ.ఎన్.ఎస్.)

విజయవాడలో వచ్చే నెల 6 న జరుగనున్న డ్రైనేజి సిబ్బంది మహాసభకు రాష్ట్ర నీటి వనరుల శాఖ మంత్రి శ్రీ శీలం సిద్ధారెడ్డి అధ్యక్షత వహిస్తారు. మర్నాడు ఆయన ఖమ్మంజిల్లా జమలాపురం గ్రామానికి వెళ్ళి గ్రామంలోని దేవాలయాన్ని సందర్శించి, గ్రామంలో జరిగే ఇతర కార్యక్రమాలలో పాల్గొంటారు.

ఆకాశవాణి

శుక్రవారం 31-5-1968

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)
62.50 మీ (4800 కిలోసై)
ఉ: 6-30 నుండి 7-45 వరకు
42.02 మీ (7140 కిలోసై)
ఉ: 8-00 నుండి 8-30 వరకు
30.86 మీ (9720 కిలోసై)
మ: 12-30 నుండి 4-00 వరకు
62.50 మీ 4800 కిలోసై
సా: 5-55 నుండి రా: 10-40 వరకు
ఉ: 6-30 వందేమాతరం, మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని 7-00 తెలుగులో వార్తలు 7-15 గాంధీ మార్గము 7-40 స్వతపల్లరి 7-45 సుశీల మాల 7-50 బజారు ధరలు 7-55 సూక్తి ముక్తావళి 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ఎస్. రాజపణ్ముఖం గానం: 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.
మ: 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి కి లే) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.
సా: 5-55 స్థానిక ప్రకటనలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) (హైదరాబాద్, కడప మాత్రమే) 6-25 ముఖ్య ప్రకటనలు చిరామ సంగీతం 6-30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 తెలుగుపాట 7-30 చిత్రసీమ 7-45 క్రాంతిపథం (విజయవాడ నుండి కి లే) 8-00 సాహిత్యగుండెని (విజయవాడ నుండి కి లే) 8-30 లలిత సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లి నుండి కి లే 9-30 నోరినాగ భూషణం: వయోలిన్ 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 హిందీలో వార్తలు 10-40 వాతావరణ సూచన జనగణమన, ప్రసార సమాప్తి.

కడప

388.8 మీ (770 కిలోసై)
సా: 5-55 నుండి రా: 10-40 వరకు
శనివారములు మాత్రము
సా: 5-55 నుండి రా: 11-10 వరకు

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)
సా: 5-55 నుండి రా: 10-40 వరకు

హైదరాబాద్-బి

288 మీ (1060 కిలోసై)
మ: 2-00 నిలయవిద్యాంసులు: సర్వమంగళ 2-10 ఉర్దూలో వార్తలు 2-20 సుగం సంగీత్ 2-30 పనుమతి దంపతులు 3-00 ప్రసార సమాప్తి.
సా: 7-30 శాస్త్రీయ సంగీత్ 8-00 పనుమతి దంపతులు 8-30 సుగం సంగీత్ 8-45 తమాషా రూపకం (హిందీ) 9-00 చిత్రవీథి 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమం 10-00 జనగణమన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)
ఉ: 6-00 వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు 6-10 భక్తిరంజని, 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తి ముక్తావళి 6-50 వాద్య సంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-15 గాంధీ మార్గము (హైదరాబాద్ నుండి కి లే) 7-40 కె. కన్నన్: వేణువు 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.
మ: 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 పనిశాలవాణి 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.
సా: 5-55 స్థానిక ప్రకటనలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 దీపావళి: వేదుల రచన గాయని: ఎస్. గోపాలరత్నం 6-30 చిత్రతరంగిణి-ఫిల్మ్ సంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-15 పాటసీమలు 7-45 క్రాంతిపథం 8-00 సాహిత్య నందిని; 8-30 కె. కన్నన్: వేణువు 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లి నుండి కి లే 9-30 సంగీతకచేరి (హైదరాబాద్ నుండి కి లే) 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 జనగణమన ప్రసార సమాప్తి.

Printed by K. R. Parrabhiram B.A. for the Proprietors of the Deccan Chronicle Press 36 Sarojini Devi Road Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal I.M.E.J. Editor: Gora Sastry.

టి.వి.లో 2వ వారం



రాజేశ్వర్-(సికింద్రాబాద్)
నేడే చూడండి
ఉదయం 11 00 గం.
మల్లీశ్వరి
(తెలుగు)
తా:-పద్మశ్రీ యన్.టి రామారావు పద్మశ్రీ భానుమతి వగైరా

అంజలి
రోజూ ఉదయం 10-30 కు
రాముడు-భీముడు
యన్. టి. రామారావు, జమున, ఎస్.వి. రంగారావు, రాజబాబు, రేలంగి
రేట్లు: 0-60, 1-00, 1-40, 1-80

నేడే చూడండి
అప్సర
(లాల్‌దర్వాజ, హైద్రాబాద్)
రోజూ 3 ఆటలు: 2-45, 6-00, 9-30
వి.వి.ఎమ్స్:
అవేకళ్ళు
(ఈస్ట్‌మన్‌కలర్)
కృష్ణ, కాంచన, పద్మనాభం, రాజబాబు, రమణారెడ్డి, నాగభూషణం

రేపటి నుండి శ్యామ్‌టాకీస్-బోలారం

పద్మశ్రీ ఎ. నాగేశ్వరరావు, రాజశ్రీ, భారతి, రేలంగి, సూర్యకాంతం, గుమ్మడి, చలం,
ప్రభాత్-హైదరాబాద్
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
ప్రభాత్-ఖమ్మం

రేపే మధ్యాహ్నం 2-15 కు
మ్యాట్నీలో ప్రారంభం

సంగీతం: కె. వి. మహదేవన్
తా: యం. జి. రామచంద్రన్ జయలలిత, నాగేశ్
రీగల్-(పైరబాబాద్, హైదరాబాద్) అంజలి-(సికింద్రాబాద్)
2-30, 6-30, 9-30 రోజూ 3 ఆటలు 2-15, 6-15, 9-30
—శ్రీ ఫిల్మ్స్ రిలీజ్

రేపే మధ్యాహ్నం 12-15 కు గొప్ప విడుదల
యూరప్, లండన్ పారిస్, జర్మనీ బీరట్, ఇతర దేశాల్లో చిత్రీకరించిన చిత్రం
సూపర్ ఫిల్మ్స్ "నైట్ ఇన్ లండన్"

(ఈస్ట్‌మన్‌కలర్)
మాలాసిన్హా, బిస్వజిత్, అన్వర్, హెలెన్, జానీవాకర్
దర్శకత్వం: బ్రిజ్ సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్
రాయల్ కృష్ణా ప్రకాష్ మనోహర్ కల్పన
హైదరాబాద్ హైదరాబాద్ హైదరాబాద్ సికింద్రాబాద్ సికింద్రాబాద్
శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు: 12-15, 3-15, 6-30, 9-30
ముందుగా మీ సీట్లు రిజర్వు చేసుకోండి
రాయల్: ఉ: 11-00 నుండి 1-00 గంట వరకు
—జగన్ పిక్చర్స్ రిలీజ్

రేపే మధ్యాహ్నం 12-30 కు విడుదల
తప్పించుకొనిపోయిన ఇద్దరు నేరస్థుల జీవితాలలో వచ్చిన అద్భుతమైన మార్పును చిత్రీకరించిన చిత్రం
శోభా చిత్రాస్ "పంజ్రే కే పంఛి"

కథ, సంగీతం, దర్శకత్వం: సలీల్ చౌధరి
మీనాకుమారి, బాలరాజ్ సహాని, అభిభట్టాచార్య, మహమూద్
ప్యాలెస్ హైదరాబాద్ కమల్ హైదరాబాద్ నటరాజ్ సికింద్రాబాద్
రోజూ 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30
—శ్రీ బాలాజీ పిక్చర్స్ రిలీజ్

రేపే మధ్యాహ్నం 3-00 గంటలకు గొప్ప విడుదల

విజయభారతి పిక్చర్స్
"మాయా సుందిరం"
నిర్మాత: పి. పెంచ్. రామలింగరాజు
కె.ఆర్. విజయ, ఆనందన్, రవిచంద్రన్, నగేష్
లిబర్టీ-హైద్రాబాద్ అలంకార్-సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 3-00, 6-00, 9-30
—వాణి రిలీజ్